VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : గురువారం; మే 7, 1953 ★ సంచిక 51

చైనాతో వ్యాపారం విషయమై అమెరికా సెనేట్ విచారణ

ఇండియాప్రభుత్వం ఎగుమతి ప్రాముఖ్యత నివ్వకుండేలా నెహ్రూ స్పష్టపరిచి

న్యూఢిల్లీ, మే 6

చైనాతో ఏయేదేశాలు వ్యాపారంచేస్తున్నాయో సెనేటర్ మెక్కార్తీ నాయకత్వాన అమెరికన్ సెనేట్ కమిటీ పరిశీలిస్తున్న విషయాలను ఇండియాప్రభుత్వం ఎగుమతి ప్రాముఖ్యత ఇవ్వడంలేదని ఈరోజు ప్రధాని నెహ్రూ స్టేట్స్‌మన్స్‌లో శ్రీ సి. సి. రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ప్రాంతులో వర్తకనౌకల సిబ్బంది సమ్మె

పారిస్, మే 5

వారానికి నలభై గంటలు మాత్రం పనిచేయించాలని కోరుతూ వర్తక నౌకా సిబ్బంది మార్సైల్స్ రేవులో సమ్మె చేశారు. అన్ని నౌకలలోని సిబ్బంది పని మానివేశారు. మరి మూడు రేవులలోనూ సమ్మె జరుగుతూంది.

రాజ్యాంగరీత్యా పార్లమెంటులోని ఉభయసభలూ సమానమే

ప్రధాన మంత్రి నెహ్రూ విస్పష్ట ప్రకటన

ప్రజాసభకు శ్రీ బిశ్వాస్ క్షమాపణ

న్యూఢిల్లీ, మే 6

ఉభయ సభల్లో ఏ ఒక్కసభ దానంతటది పార్లమెంటు కాలేదు. రెండు సభలూ కలిస్తేనే అది ఇండియా పార్లమెంటు కాగలదని ప్రధానమంత్రి నెహ్రూ యిటీవల ఏర్పడిన తగాయిదా దృష్ట్యా నేడు పార్లమెంటు ఉభయ సభల్లో ఒక ప్రకటన చేస్తూ స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగ చట్టప్రకారం ఉభయసభలూ సమానమే. ఇందులో ఒకదానిని ఎగువ సభని, రెండోదానిని దిగువసభ అని పిలవడం సరియైనది కాదు. రాజ్యాంగంలో రెండింటికీ సమానమైన హోదా వుంది. అయితే కొన్ని ఆర్థిక విషయాలు మాత్రం ప్రజాసభకే పరిమితమవుతాయి. అవేవో నిర్ణయించే తుది అధికారం స్పీకర్‌దే అనికూడా నెహ్రూ తన ప్రకటనలో తెలియజేశారు.

న్యాయశాఖామంత్రి శ్రీ బిశ్వాస్ అనుకోకుండా చేసిన తప్పిదానికి యిస్తున్న క్షమాపణను అంగీకరించినందింగా శ్రీ నెహ్రూ ఉభయసభలను అభ్యర్థించారు.

ప్రధాని నెహ్రూ ఈ ప్రకటనను మొదట ప్రజాసభలోనూ, తరువాత స్టేట్స్‌కౌన్సిల్లోనూ చేశారు. నెహ్రూ ప్రకటన చేసిన వెనువెంటనే న్యాయశాఖామంత్రికూడా క్షమాపణకోరుతూ రెండు సభల్లో ప్రకటన చేశారు.

ఉభయ సభలూ రాజ్యాంగ రీత్యా సమానమే అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించగా స్టేట్స్ కౌన్సిల్లో హర్షధ్వానాలు చెలరేగాయి.

ప్రజాసభలో న్యాయశాఖామంత్రి క్షమాపణను సభ్యులు అంగీకరించారు. కాని ఒక సభకు హాజరు కారాదని మరొక సభవారు మంత్రిని ఎలా ఆదేశించగలరనే మరొక రాజ్యాంగ తగాయిదాను లేవనెత్తారు.

డిప్యూటీ స్పీకర్ జోక్యం కలుగజేసుకొని మాట్లాడుతూ మంత్రిగారి నడవడికను గురించిన వివాదం యింతటితో ముగిసిందనీ, ఇంక రెండో విషయం నిదానంగా సభానాయకునితోనూ, యితరపార్టీ నాయకులనూ సంప్రతించి పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు.

ఉభయ సభలమధ్య సన్నిహిత సహకార మవసరం

ప్రధాని నెహ్రూచేసిన ప్రకటనలో ఈక్రింది అంశాలున్నాయి:

క్రిందటి వారంలో నేను యిక్కడ లేనప్పుడు పార్లమెంటు ఉభయసభల మధ్య అనవసర అపోహలు కలిగేలా కొన్ని సంఘటనలు జరిగినాయి. నేను రాగానే జరిగిన వాస్తవిక విషయాలను తెలుసుకోడానికి ప్రయత్నించాను.

మన రాజ్యాంగం ప్రకారం పార్లమెంటులో రెండు సభలున్నాయి. ఆ యాసభల విధులు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. రాజ్యాంగం ద్వారానే అన్ని అధికారాలు మనకు సంక్రమిస్తాయి. ఒక్కొక్క సభకు పార్లమెంటులోని సభలహక్కులను గురించి బ్రిటిష్‌లోని పార్లమెంటు సభల ఆచారాలను ఉదహరించడం, వాటిననుసరించి ఎగువ సభ అని, దిగువ సభని వాడటంకూడా జరుగుతున్నది. కాని అలా వాడటం సరియైన పద్ధతి కాదు. బ్రిటిష్ పార్లమెంటులో చరిత్రకంగా కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సాంప్రదాయాలు ఏర్పడ్డాయి. మన పార్లమెంటుకు అలా చరిత్ర లేదు. అందువలన స్టేట్స్ కౌన్సిల్, ప్రజాసభ విధులను మన రాజ్యాంగంలోనే పొందుపరచాం. ఈ రెండు సభల్లో ఒకదానిని ఎగువసభనీ, రెండోదానిని దిగువ సభనీ పిలవడం సరికాదు. రాజ్యాంగ పరిమితుల్లో కార్యక్రమ నిర్వహణ మీ యిరువురి సభ కాసభకు పరిపూర్ణ అధికారం ఉంది. ఏ ఒక్కసభ దానంతటదే పార్లమెంటు కాజాలదు. ఉభయ సభలు కలిసి నప్పుడే అది ఇండియా పార్లమెంటు కాగలదు.

మన రాజ్యాంగాన్ని జయప్రదంగా అమలు జరుపుకోవాలంటే రెండుసభల మధ్య సన్నిహితసహకారం అవసరం. రాజ్యాంగరీత్యా రెండుసభలూ సమానమే. అయితే కొన్ని ఆర్థికవిషయాలు మాత్రం ప్రజాసభకే పరిమితమౌతాయి. ఏయేవిషయాలు ప్రజాసభకు మాత్రమే పరిమితం కాగలవో నిర్ణయించే తుది అధికారం ప్రజాసభ స్పీకర్‌దే.

ఉభయ సభల గౌరవప్రతిష్టలు కాపాడటం మన విధి.

ఆ తరువాత శ్రీ నెహ్రూ తన సహచరుడైన శ్రీ బిశ్వాస్ అనుకోకుండా అన్న మాటలకు తన విచారం తెలిపారు. ఏసభ ఆదేశం ప్రకారం నడవాలో తెలియనిచిక్కులోఆయన పడ్డారనీ, జరిగిన విషయాన్ని వివరించారు. ఏ బిల్లు ఆర్థికబిల్లో నిర్ణయించే పూర్తి బాధ్యత స్పీకర్‌దే అని స్పష్టపరచారు. స్పీకర్ ఆ విషయమై ఒకసారిరూలింగ్ యిచ్చిన తరువాత దానిని సవాలు చేయడానికి వీలులేదన్నారు. ఉభయ సభల ప్రతిష్టకు భంగం కాకుండా ఉభయసభల్లోని సభ్యులూచూడవలసిన బాధ్యత ఉన్నదని నొక్కిచెప్పారు. ఇంతటితో గత వారంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు సమాప్తమైనట్లు తలచవలసిందిగా సభవారిని శ్రీ నెహ్రూ కోరారు.

ఆ తరువాత న్యాయ శాఖా మంత్రి శ్రీ బిశ్వాస్ మాట్లాడుతూ ప్రధాని చెప్పిన మాటలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు. స్పీకర్ ప్రతిష్టను భంగపరచే ఉద్దేశ్యం తన కెంతమాత్రం లేదన్నారు. జరిగిన విషయానికి తన పూర్తి విచారం వెల్లడించటమే గాక క్షమాపణకూడా తెలియజేశారు.

బళ్లారి నగరంతో సహా 3 ఫిర్కాలు ఆంధ్రలో చేర్చాలి

జస్టిస్ మిశ్రాకు గాడిచర్లవారి నివేదిక

బళ్లారి, మే 6

ఆంధ్రమహాసభ అధ్యక్షుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు నిన్న ఇక్కడ జస్టిస్ మిశ్రాను కలుసుకుని, బళ్లారి పట్టణాన్ని, దానికి తూర్పుగావున్న మూడు ఫిర్కాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

మునిసిపల్ చైర్మన్ దాసప్ప బసప్పయం, దేవేంద్రనాయుడు, డాక్టర్ యస్. వెంకట్రామన్‌గార్లు కూడా మిశ్రాను కలుసుకుని బళ్లారి తాలూకాను ఆంధ్రలో చేర్చాలని కోరారు.

జిల్లా కాంగ్రెస్ తరఫున ఒక రాయబార వర్గం శ్రీ టి. సుబ్రహ్మణ్యం నాయకత్వాన ఈవేళ మిశ్రాను కలుసుకుని, కర్నాటకుల వాదనలను నొక్కి చెప్పారు. ఎవరుచెప్పిన విషయాలను గాని అలాగే నమ్మకూడదని, వాటిని అంకెలు తదితర వివరాల సహాయంతో నిశితంగా పరిశీలించాలని వారు కోరారట.

మిశ్రాకు కర్నాటక కాంగ్రెస్ నివేదిక

బళ్లారి తాలూకాను మైసూరులో చేర్చటమే లాభమని

బళ్ళారి, మే 6

కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఈ వేళ జస్టిస్ మిశ్రాను కలుసుకుని బళ్ళారి తాలూకాను మైసూరులో చేర్చవలసిన అవసరాన్ని వివరించగా కర్నాటక కాంగ్రెసు తరఫున మెమొరాండం సమర్పించారు.

ఈ మెమొరాండంతో పాటు జనాభా లెక్కలు, న్యాయులు, మున్నగునవి బక్షపర్చబడినాయట. నీటిసహాయంతో శ్రీ నిజలింగప్ప బళ్ళారి తాలూకాను ఆంధ్రనుంచి వేరు పరచవలసిన అవసరాన్ని నిరూపించ ప్రయత్నించారట. బళ్ళారికి ఆంధ్ర దేశంతో సాంస్కృతిక సంబంధంలేదని, బళ్ళారి తాలూకా వ్యాపారం ప్రధానంగా బొంబాయి, మైసూరులతో సాగుతున్నదని తెలిపారట. అంతేగాక పాలెగాళ్ళ పాలనలోనుండి ఆభివృద్ధి చెందివున్న మైసూర్‌తో కలిపితే బళ్ళారితాలూకా అన్నివిధాలా లాభపడుతుందని వివరించారు.

బళ్ళారి, రూపనగుడి, మోకా ఫిర్కాలు తెలుగు ప్రాంతాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు చేసిన వాదనను ఖండిస్తూ, గత జనాభా లెక్కలవల్ల ఇది నిజం కాదని తేలుతున్నదని చెప్పారట. ఆలూరు, ఆదోని, రాయదుర్గం తాలూకాలను ఆంధ్రరాష్ట్రంతో చేర్చే విషయాన్ని పునఃపరిశీలించాలనికూడా నిజలింగప్ప అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

నిన్న 40 సంస్థలు మిశ్రాను కలుసుకొని ఆంధ్రుల తరఫున వాదించారు. స్త్రీల తరఫున ఒక రాయబార వర్గం మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి లక్ష్మీ నాయకత్వాన మిశ్రాను కలుసుకుని ఆంధ్రలోనే బళ్ళారిని వుంచటం న్యాయమన్నారు.

అలాగే బళ్లారిలో కేరళ సంఘం, నాంగా బ్రాహ్మణ సంఘం కూడ ఆంధ్రలోనే బళ్ళారిని వుంచాలన్నారు.

ముస్లిముల రాయబారం

ముస్లిముల తరఫున మాజీ శాసన సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్, బళ్ళారి మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కరీం ఉల్లా, మునిసిపల్ కౌన్సిలర్లు హుస్సేన్ ఖాన్, ఇతర ప్రభృతులు శ్రీ మిశ్రాను కలుసుకుని, బళ్ళారిలోని ముస్లిములు ఆంధ్రులని, బళ్ళారి ఆంధ్రకు చెందాలని తెలిపారు. సుమారు 600 మంది ముస్లిములు మిశ్రా కార్యాలయముందు బళ్ళారి ఆంధ్రకు చెందాలని నినాదాలు చేస్తూ ప్రదర్శనం జరిపారు. తమకిద్దరు రెండవభాషా తెలుగు అని వారు చెప్పారు. తమకు ఆంధ్ర దేశంతోనే సంబంధాలున్నవన్నారు.

మద్రాసు జనాభా లెక్కల అధికారి శ్రీ అచ్యుతనాథన్ గ్రామాల వారీగా లెక్కలు తీసుకుని మే 7 న ఇక్కడికి వస్తున్నారు.

చురుకైన విచారణ సమాప్తి

జస్టిస్ మిశ్రా తన విచారణను పూర్తి చేసుకుని మే 8 న బెంగుళూరు వెళ్ళుతారని అధికారపూర్వకంగా తెలియజేయబడింది.

బెంగుళూరులో చెప్పుకోదగ్గవున్న తర్వాత శ్రీ మిశ్రా 11 న మద్రాసుకు వెళతారు. మద్రాసులో ఒకరోజుండి 13న తేదీన హైదరాబాద్ వెడతారు.



వాన్టైన్‌కి కొంచం పడమరగా మెకాంగ్ నదిమీద వియంతియాన నగరంవుంది. ఆ నది సయాం సరిహద్దునుండి తొలిపోయేకోట పాక్సే నగరం ఉంది.

సోవియట్ ప్రమాదం తగ్గలేదట

డల్లెస్ బూకరింపు

న్యూయార్క్, మే 5

అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్, రెండు శాసనసభల విదేశాంగ విషయ కమిటీ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ "స్వేచ్ఛా ప్రపంచానికి సోవియటు ప్రమాదం తగ్గలేదు"న్నాడు. కనుచూపుమేర భవిష్యత్తులో అలా తగ్గే సూచనలు కూడా లేవన్నాడు.

"అంతర్జాతీయ పరిస్థితి క్లిష్టంగా వుంది. ఉదాహరణకు ఆగ్నేయ ఆసియాను చూడండి. అది మహా ప్రమాదంలో చిక్కుకొంది. ఇండోచైనా పోయినట్లయితే, ఆగ్నేయ ఆసియాలోను దూరప్రాచ్యంలోను అనేక కల్లోలాలు రేగవచ్చు" అని అన్నాడు.

ఆగ్నేయ ప్రాంతపు పరిస్థితి ప్రమాదకరం

లావోస్ పరిణామాలపై ఫ్రెంచి సామ్రాజ్యవాదుల కంగారు

పారిస్, మే 5

లావోస్ ప్రజాసేనలు తమ దాడినిప్పుడు, రాజధాని లువాంగ్ ప్రబాంగ్ మీద కాకుండా, మెకాంగ్ నదీ తీర ప్రాంతాలపైనే ప్రధానంగా కేంద్రీకరిస్తున్నారని ఫ్రెంచి మిలిటరీ అధికారవర్గాల అంచనా. ఆ ప్రాంతంలోని పాక్సే నగరం మీద ఈసేనలు పురోగమిస్తున్నాయి.

ఈప్రాంతం సయాం దేశపు సరిహద్దును ఆనుకొని ఉంది. లావోస్‌లో కల్లా అత్యంత సారవంతమైనది.

లావోస్ పరిపాలనా కేంద్రమయిన వియంతియాన నగరానికి ఆగ్నేయ ప్రాంతంలో పరిస్థితి చాలా ప్రమాదకరంగా పరిణమించిందని ఫ్రెంచి మిలిటరీ ఉన్నతాధికారులు కంగారు పడుతున్నారు. ఇందుకు కారణం అక్కడ సయాం-లావోస్ సరిహద్దు పయిన మెకాంగ్ నది ఒడ్డునున్న పాక్సేనగరం మీదికి ప్రజాసేనలు చొచ్చుకుపోవడమే నట.

పాక్సే నగరం మీద లావోస్ ప్రజా సేనల ముట్టడి జయప్రదమయినట్లయితే, లావోస్ రాష్ట్రం మధ్యలో తెగగొట్టబడినట్లవుతుందనీ, అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారి తీస్తుందనీ ఫ్రెంచివారి కంగారు. ఆ పరిస్థితుల్లో సయాంలోని ఇండోచైనా కాంటీజీకులు స్వేచ్ఛగా లావోస్ ప్రజా సేనలతో చేతులు కలపగలరని కూడా అనుకుంటున్నారు.

అదే సమయంలో లువాంగ్ ప్రబాంగ్ మీద కూడా లావోస్ ప్రజా సేనలు మెరుపుదాడులు జరపవచ్చునని వీరనుకుంటున్నారు.

లావోస్ ఘటనలను గురించి, ముఖ్యంగా ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రమాదకర పరిస్థితులను గురించి, చర్చించేందుకు ఫ్రెంచి మంత్రివర్గం రేపు సమావేశమవుతుందనుకుంటున్నారు.

అసమర్థుని అభయహస్తం

వైగాన్, మే 5

ఇండోచైనాలో ఏకాభిప్రాయాన్ని కాపాడకుండా ఫ్రాన్సు విడిచిపెట్టారు అని, ఇండోచైనా స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు వచ్చిన ఫ్రెంచి ప్రభుత్వపు ఇండోచైనా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ విటోర్నో ఈవేళ ఒక అభయం ప్రసాదించాడు.

ఇండోచైనాలో తన మిలిటరీకృషిని ఫ్రాన్సు కొనవరకు కొనసాగిస్తుందట. అవసరమైతే ఇంకా ఎక్కువ చేస్తుందట.

లావోస్ రంగంలో కూడా ఫ్రెంచి వారి రక్షణ సన్నాహాలను మరింత బలపరుస్తారట. లావోస్ ఘటనలను పేర్కొంటూ, అతను ఇలా అన్నాడు;

"ఫ్రాన్సుతో కలిసి భాగస్వాములుగా ఉండడం వల్ల కొంత వరకు పారతంత్ర్యం తప్పనప్పటికీ, ప్రయోజనాలు కూడా అనేకం ఉంటాయనేందుకు లావోస్ ఘటన లేని దర్శనం" అని అన్నాడు. ఫ్రాన్సుతో కలిసి ఉండబట్టే లావోస్ ప్రజా సేనలను ప్రతిఘటించే ప్రయత్నాలు బయలుదేరుతున్నాయనీ, అమెరికావారి ఆదనపు సహాయంకూడా లభిస్తుందనిఅన్నాడు. జనాడల్లెస్‌ని ఒప్పించి అదనపు మిలిటరీ సర్లయిలను పంపిస్తున్నారని కొప్పి చెప్పాడు.

కాంబోడియా మంత్రి ఆక్రందన

పారిస్, మే 5

కాంబోడియా ఫ్రెంచి ఆధిపత్యం క్రిందనే ఉండగా, 'కమ్యూనిస్టు' విప్లవంగాని జరుగుతే తనకూ తనరాజుగారికి చావుతప్పదని కాంబోడియా ప్రధాని నేడిక్కడ వాపోయాడు.

"కాంబోడియాకు ఫ్రెంచివారు వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వకపోతే తమకుమాట తప్పదు. లావోస్ మొదలైనట్లే త్వరగా బయలుదేరుతున్నవి పరిణామాలను మాచిపోయినా, కాంబోడియాకు వెంటనే స్వాతంత్ర్యంఇవ్వాలి. లేకపోతే ప్రజల్ని అగ్నిపుల్లలో ఉంచలేము.

"ఏనాడో ఒకనాడు, ఎంతోగో ఒకరోజు స్వాతంత్ర్యం వస్తుంది. కాని, అది ఇప్పుడే, ఫ్రాన్సు చేతులమీదుగా రావాలని మా కోరిక" అని ఈఫ్రెంచి గులాము అన్నాడు.

లావోస్ ఘటనలను చూచి కాంబోడియా ప్రజలు తమకేదో ప్రమాదం ముంచుకొస్తున్నదనుకుంటున్నారా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు అతను, "మరదృష్టవశాత్తు వారలాఅనుకోవడం లేదు" అని జవాబు చెప్పాడు.

రష్యా ప్రేరేపణమాట నిజం కాదు

లండన్, మే 5

లావోస్ పోరాటాన్ని సోవియట్ ప్రేరేపించిందనడానికిగాని, లావోస్ ఘటనలకు కొరియా యుద్ధనిరమణ సంప్రతింపులకు సంబంధం ఉందని గాని అనడానికి తమకేలాంటి ఆధారాలు లేవని, బ్రిటిష్ విదేశాంగ సహాయ కార్యదర్శి లార్డ్ రీడింగ్ ఈవేళ పార్లమెంటు ప్రభువుల సభలో తెలిపాడు. లావోస్ ప్రజా సేనలు రష్యన్ ఆయుధాలను ఉపయోగిస్తున్నాయన్న ఆరోపణను గురించి సోవియట్, చైనా ప్రభుత్వాలను అడగడం ఇప్పుడు తగదన్నాడు.

సుందరయ్యగారి ఢిల్లీ పయనం

విజయవాడ మే 6

పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు నిన్న ఉదయం రేపల్లెనుండి ఇక్కడకు వచ్చారు. నిన్న సాయంత్రమే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

పదవుల పంపకం ప్రాతిపదికపై కాంగ్రెసు నాయకుల గూడుపుఠాణీ

ఆంధ్ర ప్రజానీకానికి చంద్ర రాజేశ్వరరావుగారి హెచ్చరిక

రాజమండ్రి, మే 5

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ నిర్మాణంకోసం కాంగ్రెసు ప్రజాసోషలిస్టు, రంగా పార్టీలమధ్య ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపులు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనిగాక పదవుల పంపకం ప్రాతిపదికమీద జరుగుతున్నాయని, ఈ పదవీ వ్యామోహాపరుల గూడుపుఠాణీ చర్యలను ప్రజలందరు నిరసించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులుశ్రీ చంద్రరాజేశ్వరరావుగారు ఇక్కడ హెచ్చరించారు.

పాలకొల్లులో జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ బాలాగోపాల్ అధ్యక్షతను మొన్న జరిగిన ఒక పెద్ద బహిరంగసభలోమాట్లాడుతూ శ్రీ రాజేశ్వరరావుగారు పై విధంగా అన్నారు.

"రాష్ట్రం వస్తే ప్రాజెక్టులను కట్టలేం కేంద్ర ప్రభుత్వాన్ని కోర"మని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి చెప్పిన మాటలను ఉదహరించుతూ రాజేశ్వరరావుగారింకా ఇలా అన్నారు.

"రాష్ట్రస్థాపనా ప్రకటనరాకముందే కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు రంగా పార్టీలకు మంత్రి పదవులకోసం కీచులాట ప్రారంభమైంది. వీరందరూ కమ్యూనిస్టులను మినహాయించి ప్రభుత్వాన్ని ఏర్పరచాలని చూస్తున్నారు. బాహాటంగా ప్రకటించుతున్నారు. అయితే వీరు మంత్రి పదవుల పంపక ప్రాతిపదికపై సంప్రతింపులు జరుపుకున్నారు. అంతేకాని ఒక కనీస ప్రాతిపదిక, ప్రణాళిక మీద అవి ఆధారపడలేదు. అందుచేత ఆ ప్రయత్నాలన్నీ విఫలమై తీరుతాయని నాధృఢ విశ్వాసం.

అప్పుడే కాంగ్రెసువారిలోనే చీలికలు ఏర్పడుతున్నాయి. ఆంధ్రమంత్రులు రాజగోపాలాచారి చెప్పినట్లు చేస్తున్నారని సంజీవరెడ్డిచెబుకున్నారు. ఈ రీతిగా తాను ఆంధ్ర ప్రజలు శ్రేయస్సుకు పాటుపడుతున్నట్లు నటిస్తూ, ఆంధ్ర రాష్ట్రంలో తన సముచితస్థానం సంపాదించడం కోసం ప్రయత్నం జేస్తున్నారు. అంతేగాని ప్రాజెక్టుల నిర్మాణానికిగాని, భూ సంస్కరణలకుగాని, ఫ్యాక్టరీల నిర్మాణానికి గాని, ఈయన సిద్ధంగా లేర అనేది స్పష్టం. దీనిని బట్టి శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యాగాక తన స్వలాభం కోసం మొదటినుండీ ప్రయత్నించుతున్నారని ప్రజలు గ్రహించారా అన్నారు.

రాష్ట్రం సాధించింది సంజీవరెడ్డికాదు - ప్రజలు

రాష్ట్రం సాధించింది తానేనని ఇటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు చేస్తున్న హడావుడి గురించి రాజేశ్వరావుగారు ఈ విధంగా అన్నారు.

"మాపార్టీ రాష్ట్రాన్ని సంపాదించిందంటే మా పార్టీ సంపాదించినదని"ని ఏపార్టీకి ఆ పార్టీయే చెప్పుకోవటం జరుగుతూంది. ఆంధ్రరాష్ట్రం సంపాదించింది ఆంధ్రప్రజలేనని స్పష్టం చేస్తున్నారు. తమ ఆందోళనద్వారా ఢిల్లీప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని ఆంధ్రప్రజలు కదిలించి వేశారు. తత్ఫలితంగానే ఆంధ్రరాష్ట్రం యిస్తామని కేంద్రం ప్రకటన చేయాల్సి వచ్చింది. రాష్ట్రసాధనకోసం ఆంధ్ర ప్రజలు యిక్కడ ఆందోళన చేస్తూంటే సంజీవరెడ్డిగారు ఢిల్లీలోకూర్చుని ఆంధ్ర ప్రజలు తెలివితక్కువపనులు చేస్తున్నారని నిందారోపణ చేయడం ప్రజలందరికీ తెలియనిదికాదు. "మాకు రాష్ట్రం వద్దని" కాంగ్రెసు నాయకులు ఢిల్లీలో చెప్పుకొన్నారు. కాంగ్రెసువారు ఆంధ్రలో వున్నప్పుడు రాష్ట్రం కావాలన్నారు. ఢిల్లీ వెళ్ళగానే అక్కర్లేదని అడ్డుపుల్లలు వేశారు. అదేవిధంగా ప్రజాసోషలిస్టు నాయకులమని చెప్పుకునే వారు మద్రాస్‌లో కూర్చున్నారు. రాజమండ్రి పట్నంలో మరొక నాయకుడు ప్రజలు ప్రదర్శనలుజరుపుతూంటే మధ్యలో వదిలేసి నీళ్లుకార్చారు.

"రాష్ట్ర విషయంలో కమ్యూనిస్టులకృషి ఏ మిటో మీ కందరికీ తెలుసు. ఆంధ్ర ప్రజలు రాష్ట్రంకోసం

(మిగతా 3వ పేజీలో)

రిపబ్లిక్ ప్రాతిపదికపై ఈజిప్టు రాజ్యాంగం

ఉపసంఘ ఆమోదం

కైరో, మే 5

రిపబ్లిక్ రాజ్య ప్రాతిపదికపై నూతన రాజ్యాంగ చట్టాన్ని నిర్మించడానికి ఈజిప్టు శాసనసభ ఉపసంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

15 మందితో కూడిన ఈ ఉపసంఘం ఏప్రిల్ 29 న ఈజిప్టుకు రిపబ్లిక్ అనుగుణ్యంగా వుంటుందని తెలియచేసింది. మార్షల్‌లాను రద్దుచేసి ప్రజల రిఫరెండం ద్వారా అంతిమ నిర్ణయం చేయాలని కూడా సూచించింది.

1923 నాటి రాచరిక రాజ్యాంగాన్ని రద్దుచేసి ప్రధాని నజీబ్ ఈ ఉపసంఘాన్ని నియమించారు.

సూయజ్ కెనాల్ గురించి చర్చలు

సుహృద్భావంతో సాగుతున్నవట

కైరో, మే 5

సూయజ్ కాలువ భవిష్యత్తును గురించి బ్రిటన్ ఈజిప్టులమధ్య తిరిగి చర్చలు ప్రారంభమయాయి. సూయజ్ ప్రాంతంలోని బ్రహ్మాండమైన సైనిక స్థావరాన్ని ప్రత్యక్ష పటాలిన్ కమిటీలు చర్చించవలసిన విషయాలను గురించి తరుచుగా మాట్లాడుతున్నాయి.

ఇప్పుడప్పుడే అధికారి ప్రకటన చేయడం జరగకపోవచ్చునని ఇరు పక్షాలవారు అన్నారు.

చర్చలు సరళంగా సాగుతున్నాయట. చర్చల ప్రథమ దశను గురించి అధికారి ప్రకటన రేపు వెలువడుతుందట.

భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించుము"

విశాలాంధ్ర

7-5-53 గురువారం

వ్యవసాయ కూలీల కనీస కోర్కెలు

మన దేశంలో పదికోట్లకు పైగా ఉన్న వ్యవసాయకూలీలు ఆర్థికంగాను, సాంఘికంగాను, వైజ్ఞానికంగాను అతి నికృష్టమైన జీవితం గడుపుతున్నారు. ఫ్యూడల్ భూస్వామ్య విధానం యొక్క అమానుష దోపిడీకి వారు నిత్యమూ బలి అవుతున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనలోను, ఆతర్వాత కాంగ్రెసు హయాములోను కూడా వారి పరిస్థితిని బాగుపరచడానికెట్టి ప్రయత్నం జరగలేదు.

మోనోపైపు వ్యవసాయ కూలీలు తమ పరిస్థితిని బాగు చేసుకొనేటందుకు అనేక పోరాటాలు సాగిస్తున్నారు. కొన్ని కనీస కోర్కెలను ప్రజలముందు, ప్రభుత్వం ముందు పెట్టి ఆందోళన చేస్తున్నారు.

ఈ ఆందోళన. ఫలితంగా ఇండియా ప్రభుత్వం 1950 లో కనీస వేతనాల చట్టం వ్యాసు చేసింది. దాన్ని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఆ యా పరిస్థితుల కనుగుణ్యంగా కనీస కూలిరేట్లను నిర్ణయించవలసిందని కోరింది.

దీన్ని పురస్కరించుకొని మద్రాసుప్రభుత్వం కొన్ని వ్యవసాయ పనులకు కనీస కూలి రేట్లను నిర్ణయించింది. ఇతర సమస్యల విషయం మూకీభావం వహించింది.

ఈ విధానాన్ని వ్యవసాయ కూలీలు నిరసిస్తున్నారు.

మొన్న రేపల్లెలో జరిగిన ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ మహాసభ తమయెడల కాంగ్రెసు ప్రభుత్వం అవలంబించే వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించింది.

ఆ సభలో ఆమోదింపబడిన కనీస కోర్కెల తీర్మానం సర్వజనామోదం పొందగలదనుటలో ఎట్టిసందేహంలేదు.

మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలిరేట్లు ఇప్పుడిస్తున్న వాటికంటే కూడా తక్కువ అనీ, కూలీలకు అవినష్ట దాయకమనీ రేపల్లె మహాసభ స్పష్టంచేసింది. ఒక్కొక్క రాష్ట్రములో పరిస్థితులకే విధంగా లేనందున, వేర్వేరు తాలూకాలను దృష్టిలో వుంచుకొని వేతనాలను నిర్ణయించాలని సూచించింది. రేట్లు నిర్ణయించేటప్పుడు వ్యవసాయ కూలీల జీవిత పరిస్థితులను, వ్యవసాయం యొక్క ఆదాయ పరిస్థితులను, రెంటినీ దృష్టిలోవుంచుకోవాలని వివరించింది. ఇందుకై ఒక్కొక్క తాలూకాకు ఒక్కొక్క వేతనాలబోర్డును నియమించి అందులో కూలీ ప్రతినిధులిద్దరు రైతుల -- భూస్వాముల ప్రతినిధులిద్దరు, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఉండేలా చూడాలని సూచించింది.

ఈ సూచన చాలా న్యాయసమ్మతంగా ఉంది. గ్రామీణ ప్రజల ఐక్యతను దృష్టిలోఉంచుకొని, కేవలం తమ కోర్కెలకే ప్రాధాన్యత యివ్వకుండా, కైతాంగం యొక్క క్షేమాన్ని బట్టికూడా కూలిరేట్లు నిర్ణయింపబడాలని స్పష్టం చేసినందుకు రైతులు వారిని అభినందిస్తారు. ఎందుచేతంటే, భూస్వామ్య విధానం క్రింద వ్యవసాయ కూలీలేగాక, రైతాంగం కూడ కృంగి కృశిస్తోంది. నేటి నేడ రైతు రేపటి వ్యవసాయకూలీగా మారుతున్నాడు.

రోజు కూలీల విషయమే గాక, 360 రోజులూ కష్టించి పనిచేసే పాలేళ్ల విషయంలో కూడా రాష్ట్ర వ్యవసాయకూలీ మహాసభ కొన్ని సూచనలు చేసింది.

పై విధంగా నిర్ణయింపబడు కనీస కూలీరేటుకు 300 రెట్లు జీతగానికి సంవత్సరం జీతంగా నిర్ణయించాలని రేపల్లె మహాసభ తీర్మానించింది. పాలేళ్లు రోజల్లా కష్టపడి సంవత్సరం పొడుగునా పనిచేసేవారు కాబట్టి, సంవత్సరం మీద 30 రోజులు సెలవు ఉండాలని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే కుటుంబపోషణకు కొంత భరణం యివ్వాలని, ఇప్పుడున్న పనిభారం తగ్గేవిధంగా పని గంటలను నిర్ణయించాలనీ -- మొదలైన సూచనలు చేసింది.

గ్రామసీమల్లో నూటికి 80 మందికి పైగాఉన్న వ్యవసాయ కూలీలు, రైతులు పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారనే విషయం జ్ఞాపకముంచుకుంటే, వీరిమధ్య సుహృద్భావం, ఐక్యత ఎంత అవసరమో బోధపడుతుంది. అట్టి ఐక్యతకు పైకనీసకోర్కెల తీర్మానం ఎంతో సహాయపడగలదని అభిప్రాయ పడుతున్నాం.

రైతులకు వ్యవసాయ కూలీలకు ఉమ్మడి శత్రువైన భూస్వామ్యవర్గాల దోపిడీని, ప్రభుత్వ యంత్రం అనుసరించే విధానాలను, కలిసి ప్రతిఘటించడానికి చతుర్థ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ మహాసభ ఒక ప్రతిపాదికను తయారుచేయడం ప్రసంసనీయమైన విషయం. దీన్ని ఆధారంగాచేసుకుని వ్యవసాయ కూలీలు సాగించే పోరాటాలకు ఆంధ్రప్రజలందరి తోడ్పాటు ఉంటుందని విశ్వసిస్తున్నాం.

భాషారాష్ట్రాల అవశ్యకత

బెంగాల్ కమ్యూనిస్టు, పి. యస్. పి నాయకుల సంయుక్త ప్రకటన

కలకత్తా, మే 4

భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలను పునర్విభజించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పశ్చిమ బెంగాల్ అంతటా ప్రజలను సమీకరించడానికి బెంగాల్ భాషారాష్ట్రాల కమిటీ నిశ్చయించింది. ఇందుకోసం మే నాలుగవ తేదిన రాష్ట్రమంతటా సభలు జరపడానికికూడా నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు, ప్రజా సోషలిస్టు నాయకుడు డాక్టర్ యస్. సి. కర్, డాక్టర్ అతీన్‌లోసుగార్లు బలపరచుతూ ఒకప్రకటన చేశారు.

భాషారాష్ట్రాలను నిర్మించే విషయంలో కేంద్రప్రభుత్వం చేస్తున్న జాగు వలన, అనుసరించుతున్న అనిశ్చిత వైఖరివలన శ్రీ వైద్యనాథ్ మిశ్రా లాంటి ప్రజాసేవకుడు నిరాహారదీక్షకు గడంగవలసి వచ్చిందని వారు తమ ప్రకటలో పేర్కొన్నారు.

వారింకా యిలా అన్నారు:

పరిస్థితులు విషమించి కనీస అమూల్యమైన ప్రాణాన్ని మనం పోగొట్టుకోకుండా జాగ్రత్తపడవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది. మాటలరీసకు కొన్ని తీర్మానాలు చేయడం తప్పితే ఈ విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంకాని, కాంగ్రెసుకాని ఏమీ చేయలేదు." (వి. వి.)

సంయుక్త మహారాష్ట్రం

వెంటనే ఏర్పడాలనే డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వ మంత్రి ఆమోదం

కొల్లాపూర్, మే 4

సంయుక్త మహారాష్ట్ర స్థాపించబడాలనే డిమాండ్‌ను బలపరచుతూ కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ మొన్న ఇక్కడ జరిగిన అఖిల భారత మరాఠీ విద్యామహాసభలో ప్రసంగించారు.

మహాసభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ డాక్టర్ దేశముఖ్ ముందు కష్టాలు వస్తాయనే భయ, సందేహాలు లేకుండా మహారాష్ట్ర లందరూ సంయుక్త మహారాష్ట్ర నిర్మాణంకోసం కృషిసలపాలని కోరారు.

మహాసభకు ప్రతినిధులుగా బొంబాయి, మధ్యప్రదేశ్, బరోడా; గ్వాలియర్, బెంగుళూర్ ల నుండి సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు.

మహాసభకు ప్రభుత్వ ఉద్యోగులెవరూ హాజరు కారాదని ఆదేశించుతూ బొంబాయి ప్రభుత్వం జారీ చేసిన నిషేధాజ్ఞను డాక్టర్ దేశముఖ్ ప్రస్తావించి అది పొరపాటుగా జారీ చేయబడి ఉండవచ్చుననీ, దానిని అధికారులు ఉపసంహరించుకొంటారని తాను ఆశిస్తున్నానన్నారు.

మహాసభలో బొంబాయి నగరంతో సహా సంయుక్త మహారాష్ట్రను ఏర్పరచాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

మహాసభకు బొంబాయి రెవెన్యూ మంత్రి శ్రీ బి. యస్. హిరే ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

పెప్సూలో దమననీతి

విచారణకు కిసాన్ కౌన్సిలుచే సబ్‌కమిటీ నియామకం

న్యూఢిల్లీ, మే 4

పెప్సూలో ప్రభుత్వం కౌల్దార్లపై జరుపుతున్న దురంతాలను, దేదఖలీలను విచారించే నిమిత్తం ముగ్గురు పార్లమెంటు సభ్యులతో కేంద్ర కిసాన్ కౌన్సిలు వారు ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఉపసంఘం సభ్యులు శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ దశరథ దేవ్, శ్రీ బద్దంఎల్లారెడ్డి ముగ్గురూ కేంద్రకిసాన్ కౌన్సిలు సభ్యులే. (వి.వి)

డయ్యరును తల దన్నిన దురంతాలు

పెప్సూ పరిస్థితిపై డా. స్వర్ణసింగ్ ప్రకటన

తప్పుకుండీ, మే 4

పెప్సూరాష్ట్ర శిరోమణి అకాలీదళ ప్రధాన కార్యదర్శి డా. స్వర్ణసింగ్ - పెప్సూలో జరుగుతున్న పోలీసు దురంతాలను, పరిపాలకుల ముక్కురత్వాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఇలా ప్రకటిస్తున్నారు.

పెప్సూలో కౌల్దార్లపై ప్రభుత్వము సాగిస్తున్న దురంతాలను గురించి హృదయవిదారకమైన వార్తలు వస్తున్నాయి. పోలీసులు రెవెన్యూ అధికారులు ఇక్కడ దిస్తు బకాయిలు వసూలుచేసే పద్ధతులు ఇంగ్లీషువారి పాలనను డయ్యరు దురంతాలను కూడా మరపిస్తున్నాయి.

ఇంకా చీకటి చీకటిగా వుండగానే పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు ఆయుధాలతో లారీలపైవచ్చి గ్రామాన్ని చుట్టు ముట్టుతారు.

గ్రామీణు లెవరూ ఊరుబైటికి పోవడానికి వీలులేదు. పశువులు - ఇంటి సామాను - పుస్తె పూసా అమ్మి అయినా సరే ముందు బకాయి చెల్లించితీరాలి. బకాయి చెల్లించేవరకూ పోలీసు దండనను భరిస్తూవుండాలి.

ఈ విధంగా పెప్సూలో కేంద్ర పరిపాలనాధికారి రాజుగారి ప్రభుత్వం బిస్వేదారులను (భూస్వాములను) సంతోషపెట్టడంకోసం కౌల్దార్లపైన అనేక దురంతాలు సాగిస్తోంది. రైతు నాయకులను జైళ్ళలో కుక్కుతోంది అని స్వర్ణసింగు అంటున్నారు.

ఈ దురంతాలను ఎదుర్కొనేందుకు శాంతియుతంగా ఆందోళనచేయవలసిందిగా రైతులకూ దర్శన్‌ను విడనాడవలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. (వి. వి.)

కరాచీలో కార్మికుల సమ్మె

బ్రిటిష్ కంపెనీలలో అశాంతి

కరాచీ, మే 4

కరాచీలోని లివర్ బ్రదర్స్ సబ్బుల కంపెనీ కార్మికులు ఇప్పటికి పదిరోజుల నుంచి సమ్మె సాగిస్తున్నారు. కంపెనీ యజమానులు పాకిస్తాన్-భారత కార్మికుల యిరువురి విభజన చూపకూడదని వీరి కోరిక.

వీరి సమ్మెపట్ల సానుభూతి ప్రకటిస్తూ ఇతర బ్రిటిషు కంపెనీలు-బర్మా షెల్, యునైటెడ్ కంపెనీ కార్మికులూ, అమెరికన్ కంపెనీ - జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ, వండర్ లైట్ కంపెనీ మొదలగు కంపెనీ కార్మికులూ తీర్మానాలు చేశారు. అవసరమైన పక్షంలో తాము కూడా సమ్మె చేయడానికి సిద్ధమేనని వారా తీర్మానంలో పేర్కొన్నారు. (వి. వి.)

జస్టిస్ మిశ్రాకు నివేదికల సమర్పణ

బళ్లారి ఆంధ్ర సంస్థల తరఫున

బళ్ళారి, మే 4

బళ్లారి తాలూకాను ఆంధ్రలో చేర్చాలని కోరుతూ, గత రెండు రోజులలో ఈ క్రింద పేర్కొన్న సంఘాలవారు జస్టిస్ మిశ్రాకు వేరువేరుగా నివేదికలు సమర్పించారు.

దూదేకులవారి సంఘం, ముస్లిం యూత్‌లీగ్, మహారాష్ట్ర సూర్యవంశక్షత్రియసంఘం, ఆంధ్రయువజనసంఘం, రాయల బాల వైశ్య సారస్వతసంఘం, జనరల్ మర్చెంట్సు అసోసియేషన్, కిరాణా వ్యాపారస్థులసంఘం, వాణి వైశ్యసంఘం, చెల్లం, నూలు, నూనె వ్యాపారస్థుల సంఘాలు, శెట్టిబలిజ సంఘం, రెడ్డి మహాసభ.

పాలిటెక్నికల్ ఆంధ్ర విద్యార్థుల సంఘంవారు ఒక నివేదిక సమర్పిస్తూ తమ స్కూలులో మొత్తం 208 మంది విద్యార్థులున్నారనీ, అందులో 198 మంది ఆంధ్రులనీ తెలియజేశారు. బళ్ళారి పట్టణం ఆంధ్రలో చేర్చాలని కోరారు.

కన్నడ సంస్థలు

బళ్లారి తాలూకాను మైసూరులో చేర్చాలని కోరుతూ ఈ క్రింద పేర్కొన్న కర్ణాటక సంస్థల వారు జస్టిస్ మిశ్రాకు నివేదికలు సమర్పించారు.

మహాజన్ వ్యాపారస్థుల సంఘం, జైనసంఘం, కిరాణ వ్యాపారస్థుల సంఘం, విద్యార్థుల యూనియన్, వెనుళ్ళ, వ్యాపారస్థుల సంఘం, పాలవాళ్ళ సంఘం, బళ్ళారి సిస్టర్స్ అసోసియేషన్, పాలిటెక్నికల్ కన్నడ విద్యార్థుల సంఘం, కన్నడ యువజన సంఘం.

ఎర్రగుడి, వడ్డేపాట్టి, హరంగిబోణి, కొళగల్లు గ్రామాలకు చెందిన ప్రజలు కొందరు వేరువేరుగా నివేదికలు యిచ్చారు.

పాకిస్తాన్ జూట్ పరిశ్రమదుస్థితి

కరాచీ, మే 4

పాకిస్తాన్ జూట్ పరిశ్రమలో దుస్థితి దినదినం తీవ్రం అవుతూంది. కామన్వెల్తులో పాకిస్తాన్ భాగస్వామిగా వుండడంవలన కలిగిన వ్యాపార సౌకర్యాలను ఉపయోగించుకొని బ్రిటిష్ వ్యాపారులు పాకిస్తాన్ జూట్ పరిశ్రమను దుర్గతికి ఈడుస్తున్నారు.

పాకిస్తాన్ జూట్ పరిశ్రమలో నూటికి 60 వంతులకు పైగా విదేశీయుల చేతిలో, ముఖ్యంగా బ్రిటిష్ వ్యాపారుల చేతిలో వుంది. ఈ బ్రిటిష్ కంపెనీల ప్రధాన కార్యాలయాలు బ్రిటన్‌లో వుంటాయి. వాణిశాఖలు పాకిస్తాన్‌లో పనిచేస్తూ రైతులనుంచి జూట్‌ను కొని సంపుతూంటాయి. జూట్‌కు పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ధరను నిర్ణయించినా మార్కెటులోవున్న దుస్థితి మూలంగా బ్రిటిష్ కంపెనీల ఏజంట్లు చాల చౌకగా రైతులనుంచి జూట్ కొనేస్తున్నారు. అది బ్రిటన్‌కు, అక్కడినుంచి విదేశాల కాతాదారులకు ఎగుమతి చేయబడుతూంది. వీరికి పాకిస్తాన్ నిర్ణయించిన ధరలకన్న చౌకగానే ఇచ్చి బ్రిటిష్ వ్యాపారులు దండిగా లాభాలు తీస్తున్నారు.

ఈవిధంగా విదేశాల వర్తకులు పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్న తక్కువధరకు బ్రిటన్‌నుంచి జూట్ కొనగలగడంచేత తమ కాతాలను అక్కడే పెడుతున్నారు. ఆవిధంగా పాకిస్తాన్ ఎంతో ధనాన్ని పోగొట్టుకొంటూంది. ఈ విషయమై పాకిస్తాన్ జూట్ అసోసియేషను ప్రభుత్వానికి పంపిన విజ్ఞప్తులు ఇంతవరకు ఫలవంతం కాలేదు. ప్రభుత్వం కలిగించుకోవడంలేదు.

అంతర్జాతీయ డాక్టర్ల శాంతి మహాసభ

ఇండియా నుండి ప్రతినిధుల ఎన్నిక

కలకత్తా, మే 2

కలకత్తాలో నిన్నటి దినం 100మంది ప్రముఖ శాంతి కాముకులైన డాక్టర్ల సమావేశం జరిగింది. అందులో ఇతర రాష్ట్రాలకు చెందినవారుకూడ కొందరున్నారు. ఈ నెలాఖరున వియన్నాలో జరుగనున్న అంతర్జాతీయ డాక్టర్ల సమావేశానికి సన్నాహాలు జరిపే నిమిత్తం ఈ సభ ఏర్పాటు చేయబడింది.

ఇండియాలోని డాక్టర్లు శాంతిపక్షం వహించి ఎందుకు పనిచేయాలో ఈ సమావేశం స్పష్టంచేసింది. గత యుద్ధానంతరం ఇండియాలో ఏర్పడిన దుర్భర పరిస్థితులను గురించి వారు చర్చించారు. యుద్ధంకాని, చివరికి యుద్ధ భీతికాని దేశానికి ఎంతో హానికలిగిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు.

సమావేశానికి డాక్టరు కె. కె. సేన్‌గుప్త అధ్యక్షత వహించారు. డాక్టరు నారాయణరావు, డాక్టరు సోర్, డాక్టరు సమర్ రాయ్ చౌధరి, డాక్టరు నిహార్ కుమార్ ముఖర్జీ, డాక్టర్ భూపాల్ బోస్ ప్రభృతులు ఉపన్యసించారు.

అంతర్జాతీయ డాక్టర్ల సమాఖ్యకు ఇండియానుండి 5 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు; వారిలో డాక్టరు బాలిగా, డాక్టరు నిహార్‌కుమార్ ముఖర్జీ, డాక్టరు సమర్ రాయ్ చౌధరీలు వున్నారు. (వి. వి.)

తెలంగాణాలో 'మే' దినోత్సవ సంరంభం

గ్రామసీమల్లో రైతు కూలీల సభలు: పట్టణాల్లో కార్మికుల ఐక్య ప్రదర్శనలు

జోర్నకల్, మే 3

మే దినోత్సవం తెలంగాణాలోని కార్మిక కేంద్రాలన్నిటిలోను వివిధ తాలూకాలలోను చాల జయప్రదంగా జరిగింది.

డోర్నకల్‌లో స్థానిక రైల్వే యూనియన్ చొరవతో ఇతర కార్మికులుకూడా సెలవు సంపాదించుకున్నారు. 200 మందితో ఊరేగింపు తదనంతరం బహిరంగ సభ జరిగాయి. మానుకోట తాలూకా ప్రజా పుద్యమ నిర్మాత శ్రీ కొండపల్లి గోపాలరావు, రైల్వే యూనియన్ కార్యకర్తలు శ్రీ డేవిడ్‌రాజు, కె. సూర్యనారాయణగార్లు మే దినోత్సవ ప్రాముఖ్యత గురించి, తెలంగాణా ప్రజా పుద్యమం గురించి మాట్లాడారు.

కొత్తగూడెంలో 7 వేల మందితో సభ

మేడే సందర్భంలో కొత్తగూడెంలో ఇచ్చట దాదాపు 6 వందలమంది కార్మికులు ఎర్ర జండాలు తీసుకొని ఊరేగింపు జరిపారు. ఉదయం 6 గంటలకు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపైన ఎర్ర జండా ఎగురవేశారు. 6-30 గంటలకు సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ఆఫీసుపైన శ్రీ జి. బాబయ్యగారు కార్మిక సంఘం ఎర్రజెండా ఎగురవేశారు. బర్లీగనివద్ద శ్రీ వి. సత్యనారాయణగారు కార్మిక జెండాను, శ్రీ వి. రాజేశ్వరరావుగారు కమ్యూనిస్టుపార్టీ జెండాను ఎగురవేశారు. శ్రీ కొమరయ్యగారు సి. యస్. పి. వద్ద జెండా ఎగురవేశారు. ఆంధ్ర క్యాంపులో రెండుచోట్ల కమ్యూనిస్టు పార్టీ జెండా ఎగురవేశారు. వర్క్‌షాపు పొరజు, అప్రెంటీసు అసోసియేషన్, మెయిన్ స్టోర్సు, హాస్పిటల్, మేగజీన్, నంబరు 1,2,3,4,5, ఇంక్లయిన్‌లవద్ద కార్మిక జెండాలను ఎగురవేశారు. జెండా ప్రతిష్టాపన కార్మికులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

సాయంత్రం 6-30 గంటలకుయూనియన్ ఆఫీసు ఆవరణలో బహిరంగసభ జరిగింది. సభకు జి. బాబయ్య అధ్యక్షతవహించారు. శ్రీపి. సత్యనారాయణగారు మేడేయొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యతను తెలియపరిచారు. ప్రజల యొక్క కోరికపై ఇటీవలనే జామీనుపై విడుదలైన శ్రీ వంగరాజేశ్వరరావుగారు తెలంగాణాపోరాటాన్ని వివరిస్తూ, కమ్యూనిస్టుపార్టీ యొక్క ఆశయాన్ని తెలియపరుస్తూ, పేదప్రజల రాజ్యానికై పాటుబడుతామని శపథం చేసారు. శ్రీ యం. కొమరయ్య, వెంకటరావు, ఆజం మమ్మదు అబ్బులు సభాంగారలు మాట్లాడారు. రాత్రి జరిగిన సభలో పంబాబు రైతు నాయకులు మాట్లాడారు. సభకు 7 వేల మంది ప్రజలు వచ్చారు.

వరంగల్‌లో

వరంగల్ పట్టణంలో పట్టణ కమ్యూనిస్టుపార్టీ కమిటీ నాయకత్వాన వివిధ వార్డులలో మే దినోత్సవ సందర్భంలో ఉదయం ప్రభాత్ భేరీలు, జండా నందనాలు, వార్డు మీటింగులు, ఊరేగింపులు జరిగినవి. లక్ష్మీపురం, కాశిబుగ్గ, కాలని, రంగశాయిపేట, శంభునిపేట, దేశాయిపేట వార్డులలోని ఈ కార్యక్రమాలకు శ్రీ యస్. రామనాథం (ఉపాధ్యక్షుడు అ. హైం. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు), శ్రీ జి. రాజలింగమూర్తి (కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టు కమిటి), శ్రీ టి. యల్. నరసింహారావు (కార్యదర్శి పట్టణ పి. డి. యస్) ఇతర ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు గోవిందరావు, రాజనారాయణ, మదన్ మోహన్ మొదలగువారు పాల్గొన్నారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో తెలంగాణా పర్యటనకువచ్చిన శ్రీ కార్యానందశర్మ (అ॥ భా. కిసాన్ సభ ఉపాధ్యక్షులు), స్వరన్ సింగ్ (పెప్సూ కిసాన్ నాయకులు) శ్రీ టి. యల్. నరసింహారావు, కె. రాఘవయ్య మొదలగు ప్రముఖులు "మేడే" ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.

ఖమ్మం తాలూకాలో

ఖమ్మం తాలూకాలో మేడే రోజున రైతులు, కూలీలు బ్రహ్మాండమయిన ప్రదర్శనములతో మేడే ఉత్సవం జయప్రదంగా జరిపారు. యేదులాపురం ముత్తగూడెం, కాశిరాజుగూడెం, ఆరెంపల, లక్ష్మీపురం, వెంకటాయపాలెంలో బహిరంగసభలు జరిగాయి. సభలో బి. కృష్ణయ్య యం. ఎల్. ఏ. గారు ఉపన్యసించారు. అన్ని గ్రామాలలో రైతులు తమ జీతగాండ్లకు సెలవు యిచ్చి వారితోపాటు ఉత్సవములో పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో ఎర్ర జండాలు ప్రతిష్టచేసినారు.

సూర్యాపేట తాలూకాలో

సూర్యాపేట తాలూకా పిరికొండ గ్రామములోకి సాయింత్రము నాల్గుగంటలకు పురోగింపు దాదాపు 50 మంది ప్రజతో జరిగింది. రాత్రి బహిరంగ సభ జరిగింది. సభకు దాదాపు 500 మంది ప్రజలు హాజరు అయినారు. లక్ష్మణాచారి వైజ్ఞానిక దళము పాటలు పాడినారు. వైద్యదొరసేన్ ఖద్దర్దార్ వెంకన్న మేడే గురించి వుపన్యసించారు.

మూసుకోట తాలూకాలో

తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన వివిధ గ్రామాలలో మే దినోత్సవాలు దిగ్విజయంగా జరుపబడినవి.

కొర్వి, రాజోలు, కేసముద్రం, మొదలగు గ్రామాలలో వందలకొద్దీ రైతు కూలీలు, కార్మికులు కలసి ఊరేగింపులు జరిపారు. బహిరంగ సభలు పెట్టి అన్ని గ్రామాలలో ఎర్ర జండాలు ప్రతిష్ట చేసినారు.

ఘటకేశ్వరలో

ఘటకేశ్వర (హైద్రాబాద్) లోని అఖిల హైద్రాబాద్ బ్రూక్‌బాండ్ కామ్‌గార్ యూనియన్‌వారు మే దినోత్సవం రోజున పెద్ద ఊరేగింపు సాయంకాలం బహిరంగసభ జరిపారు. సభకు యూనియన్ అధ్యక్షులు శ్రీ యాదగిరి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర జిల్లాలలో

మే దినోత్సవంనాడు విశాఖపట్నములో 1500 మంది కార్మికులు ఊరేగింపు జరిపారు. పంచవర్ష ప్రణాళికలో రిట్రెంచిమెంటు తీసివేయాలని, గ్రైంచి కంపెనీలో ఒడంబడిక రద్దు చేయాలని, తీసివేసిన పనివారిని పనిలో పెట్టుకోవాలనే నినాదాలు యిస్తూ కార్మికులు బహిరంగ సభకు చేరారు. సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు. శ్రీ యం. వీరభద్రం, సేవల్ జేన్ ఉపాధ్యక్షులు శ్రీ మోసెస్, హార్బర్ యూనియన్ కార్యదర్శిగార్లు మే దినోత్సవం గురించి మాట్లాడారు. నావికా కేంద్ర పరిస్థితుల పరిశీలనకు విచారణ కమిటీ నియమించాలని తీర్మానం చేయబడింది.

ఇతర చోట్ల

ఆంధ్ర జిల్లాలలో బందరు, అనకాపల్లి, పర్చూరు, చిట్టివలస, పాలకొల్లు, ఆకోను, నాగులపాడు, పెదనందిపాడు, కొటికలపూడు, దాములూరు, మూదల, పాడిపర్రి, ఇందుకూరుపేట రాయగడ (జోరాపుట్టుజిల్లా) మొదలైనచోట్ల కూడా మే దినోత్సవసభలు జరిగాయి.

సభలు సమావేశాలు

పత్తికొండ తాలూకా ప్రాథమికోపాధ్యాయ తృతీయ మహాసభ గోనెగండ్లలో 10-5-53 న జరుగుతుంది. రాష్ట్రసంఘ కార్యదర్శి వెంకటరాజు రామకృష్ణయ్యగారు (ఎం. ఎల్. సి.) హాజరవుతారు.

♦ ♦ ♦

కర్నూలు తాలూకా యువజన సంఘ కార్యవర్గ సమావేశము జిల్లా యువజన సంఘ ఆఫీసు (కర్నూలు)లో జరుగుతుంది.

♦ ♦ ♦

రాజోలు తాలూకా విద్యార్థి ఫెడరేషన్ ప్రథమ మహాసభ మే 8 వ తేదీన రాజోలులో జరుగుతుంది.

1953 మే 7 గురువారం
విజయ సంవత్సర
వైశాఖ బహుళ
నవమి రా. 11-55
ధనిష్ట ప. 3-37

తెల్గులు

ఇంకా కృష్ణా-పెన్నారుపై మోజు

అర్యా,

ఏప్రిల్ 22వ తేదీ నెల్లూరుజిల్లా కలువాయిలో పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి గారికి అక్కడి యింజనీరు స్వాగతమిచ్చారని, సోమశిల రిజర్వాయరును గూర్చి విపులంగా చెప్పారని పత్రికల ద్వారా వార్త వచ్చింది. ఈ ఆఫీసరు యొక్క హోదా "కృష్ణా-పెన్నారు ఎక్జిక్యూటివ్ యింజనీరు" అని తెల్పారు.

కృష్ణా - పెన్నారు, సోమశిల రిజర్వాయరు అంటేనే ఆంధ్ర ప్రజలకు అనుమానాలున్నాయి. ముక్కోటి ఆంధ్రులు కృష్ణా - పెన్నారుకు వ్యతిరేకంగా పోరాడారు. జయించారు. కేంద్ర ప్రభుత్వంకూడ కృష్ణా-పెన్నారు అవసరం లేదని తీర్పు యిచ్చింది. కాని ఈ ఆఫీసర్ల హోదాలు, పేర్లు ఎందుకు మారలేవు? దీనిలోని కుంభకోణమేమిటి? మంత్రి రంగారెడ్డిగారు ఆంధ్ర ప్రజలకు సమాధానం యివ్వాలి.

మహబూబ్ ఆదం
సంయుక్త కార్యదర్శి
నందికొండ ప్రాజెక్టు కమిటి
విజయవాడ 5-5-53

స్థానిక సంస్థల నుంచి సెనేట్‌కు ఎన్నిక

వాల్తేరు, మే 1

తూర్పుగోదావరిజిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ వి. వి. ఆర్. దీక్షితులు ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అనంతపురంజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి అనంతపురం మునిసిపల్ కౌన్సిలు సభ్యులు శ్రీ బి. అంజప్ప ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కరువు కాటకాల నివారణకు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం

ప్రజాతంత్రవాదుల కవసరమని శ్రీ కార్యానందశర్మ ఉద్ఘాటన

ముల్గు, మే 2

తెలంగాణాలో పర్యటిస్తున్న పెప్సురాష్ట్ర రైతునాయకులు, బీహార్ రైతునాయకులు శ్రీ కార్యానందశర్మ నేడు ముల్గు వచ్చారు. వారి రాకసందర్భంలో ఏర్పరచబడిన సభలో శ్రీ శర్మ ఉపన్యసిస్తూ కరువుకాటకాలను, నిరుద్యోగాన్ని నివారించాలంటే కమ్యూనిస్టుపార్టీనాయకత్వాన ప్రజాతంత్రవాదులు మాత్రమే చేయగలరని ఉద్ఘాటించారు.

మే 2వ తేదీన ములుగు పట్టణం కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం ఆధ్వర్యాన బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. సభకు దాదాపు రెండువేల మంది ప్రజలు హాజరు అయ్యారు.

సభా కార్యక్రమం రాత్రి 8 గంటలకు ప్రారంభించబడింది. సభకు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యస్. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ తెలంగాణా పర్యటనకై వచ్చిన నాయకులను, వరుసగా పరిచయం చేయించారు. ఇదే సందర్భంలో ఆరు సంవత్సరాల నుండి అజ్ఞాతవాసం చేస్తున్న శ్రీ దొండేటి వాసుదేవరావు, శ్రీ ఓంకార్‌లు సభకు వచ్చారు. సభ తరఫున అధ్యక్షులు వారిని ఆహ్వానిస్తూ, పూలమాలలు వేయగా, కరతాళధ్వనుల మధ్య వారిరువురు వేదికమీద నిల్చున్నారు.

శ్రీ ఓంకార్ ప్రభుత్వం నిర్బంధాలు ప్రయోగించిన ఉద్దేశాన్ని వివరిస్తూ, ఇప్పటికీ ప్రభుత్వం వారంట్లులేనిది ఒక ప్రక్కన చెప్తూ రెండవ ప్రక్కన అరెస్టు గావించడం జరుగుచున్నదని ఖండించారు. అందర్నీ బయటకు రానివ్వాలని, నిషేధాలు రద్దు చేయాలని, ప్రజలంతా ఐక్యంగా ఆందోళన చేయాలంటూ విజ్ఞప్తిచేశారు.

ఏమ్మెల్యే శ్రీ నాగులేశ్వరరావు మాట్లాడుతూ, తమను బయటకు తెచ్చిన ప్రజానీకానికి అభివందనలు తెలియజేసారు.

దారిద్ర్యం పోయి సుఖిక్షంకావాలంటే, మూడుముక్కలాటను నెంటనే నిషేధించాలి. "

సంక్షిప్త వార్తలు

డోకిపర్రు

కృష్ణాజిల్లా డోకిపర్రు గవర్నమెంటు మిడిల్ స్కూలు వార్షికోత్సవం ఏప్రిల్ 28 వ తేదీన జయప్రదంగా జరిగింది. పలువురు ప్రముఖులు వార్షికోత్సవ సభకు ఆహ్వానించబడ్డారు. 'వీకాభిప్రాయం', 'బ్రతుకుతెరువు' అను నాటకాలను బాల, బాలికలు ప్రదర్శించారు.

గుంతకల్లు

గుంతకల్లు హరిజన బాలికల వసతి గృహం నూతన కార్యవర్గం ఏప్రిల్ 30 వ తేదీన సమావేశమైంది. మేనేజింగ్ కమిటీకి శ్రీ పి. అరుణాచలం గారు అధ్యక్షులుగను, శ్రీ డబ్ల్యు. రామారావు గారు కార్యదర్శిగను, శ్రీ కె. ఆర్. వీరన్న, శ్రీ కె. తిప్పయ్య, శ్రీ. కె. పురుషోత్తమరావు, శ్రీ జి. తిమ్మరుసు గార్లు సభ్యులుగాను ఎన్నికైనారు.

పెద్దముడియం

పెద్దముడియంలో యువజనసంస్కార కళాసమితి ఆధ్వర్యాన ఏప్రిల్ 29 వ తేదీన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు రేకూరుసుబ్బారావు, కె. సుబ్బారెడ్డి, యం. వి. సుబ్బారెడ్డి, ఆర్. పి. కుమార్, బైరెడ్డి నరసింహారెడ్డిగార్లు అభ్యుదయ నాటక కళాప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు. తర్వాతసమితి వారిచే "పేదపిల్లా" అనునాటకం ప్రదర్శించ బడింది. సుమారు 4 వేలమంది ప్రజలు ఈ ప్రదర్శనానికి హాజరైనారు.

కంభం

కర్నూలుజిల్లా కంభంలో తాలూకా రైతుసంఘం ఆధ్వర్యాన ఏప్రిల్ 26 వ తేదీ బహిరంగసభ జరిగింది. శ్రీ గడ్డె రామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చండ్ర పుల్లారెడ్డి, మోటూరి హనుమంతరావు, పద్మావతమ్మ, పూల సుబ్బయ్య, గఫూర్‌గార్లు వివిధ సమస్యలపై ఉపన్యసించారు. సభకు 3 వేల మంది ప్రజలు హాజరైనారు.

పేపేరు

రేపల్లెతాలూకా పేపేరుగ్రామంలో శ్రీ గుత్తికొండ ఆంజనేయులు వీరరాఘవమ్మ గార్లకు జరిగిన సంస్కరణ వివాహానికి శ్రీ వెంకటగారధ్యక్షత వహించారు. పద్మసాలీలలో వితంతు వివాహాలు ఇంతవరకు తక్కువ. అందుచే గ్రామస్థులందరు ఈ వివాహానికి అన్ని విధాలా ప్రోత్సాహం చేశారు.

హాస్పేట

తుంగభద్ర ప్రాజెక్టులో పనిచేస్తున్న జి. యల్లారెడ్డి అనే కార్మికుడు జూనియర్ ఇంజనీయరు శ్రీ కృష్ణమయ్యంగార్ తనకు యివ్వవలసిన డబ్బును సరిగా యివ్వటంలేదని,అనేక లంచాలు తీసుకొన్నాడని, తనకు సరియైన న్యాయం కల్గజేయాలని కోరుతూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాధికారులకు, పబ్లిక్ వర్క్సు అధికారులకు పత్రికలకు ఒక విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు

చిత్తూరు సంతపేట యువజన సంఘం వర్కింగ్ కమిటీ సమావేశం ఏప్రిల్ 30 వ తేదీన శ్రీ బాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. జమా ఖర్చులు, రీడింగు రూము విషయమై చర్చించారు. మే నెల 1 వ తేదీనుండి ఇంగ్లీషు దినపత్రిక, తమిళ వారపత్రిక తెప్పించుటకై తీర్మానించారు.

రూనవరం

భద్రాచలం తాలూకా శబరినదీ ప్రాంతంలో కోయరైతుల సుండియు. వి. రమణారెడ్డి అనే యక్సయిజు లేంజి యిన్‌స్పెక్టరు స్వంత ఉపయోగానికి వుంచుకొన్న పొగాకుకు కూడా పన్ను వసూలుచేసి తీసుకుపోయాడు. రైతులు యీ విషయమై అధికారులకు రిపోర్టు చేయగా పై అధికారులువచ్చి దర్యాప్తు చేస్తున్నారు.

ఏలుపోడు

నెల్లూరుజిల్లా ఎలుపోడు గ్రామ పంచాయితీకి పోటీచేస్తున్న వట్టికాళ్ళ కొండయ్యగారిపట్ల పంచాయితీ ఆఫీసరు అసభ్యంగా ప్రవర్తించినందున అసమ్మతి తెలియజేస్తూ శ్రీ కొండయ్య 309 మంది ఓటర్లతో సహా గయాటికి వెళ్ళిపోయారు.

ఆత్మకూరు

గుంటూరు తాలూకా ఆత్మకూరు పంచాయితీబోర్డుకమిటీ యిటీవల సమావేశమై రాజధాని నగరం అందరి అంగీకారంతో వుండేటట్లు గుంటూరు-విజయవాడ పట్టణాలమధ్య యిస్తాలు చేయాలనీ, యితర రాష్ట్రాలలో వుండిపోయిన తెలుగు ప్రాంతాలను ఆంధ్రలో చేర్చాలనీ కోరుతూ తీర్మానాలు చేసారు.

'కమలాపురంతాలూకాలో గంజికేంద్రాలు తెరవాలి'

కడపజిల్లా కలెక్టరు వద్దకు రైతుకూలీల ఆకలియాత్ర

కడ్డంవారిపల్లె, మే 3

కమలాపురం తాలూకాలో గంజికేంద్రాలు ప్రారంభించాలి, నిర్బంధపు శిస్తు వసూళ్లు వాయిదా వేయాలి మున్నగు నినాదాలిస్తూ 500 మంది రైతుకూలీలు గత గురువారంనాడు జిల్లా కలెక్టరువద్దకు ఆకలియాత్ర చేశారు. పది రోజులలోపల గంజికేంద్రాలు తెరువకపోయిన పక్షంలో తమ ఆఫీసులోనే సత్యాగ్రహం చేస్తామని కూడ కలెక్టరుకు తెలియజేశారు.

కమలాపురం (కడప) తాలూకా రైతుసంఘం,కూలీ సంఘం, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన ఏప్రిల్ 30 వ తేదీన దాదాపు 20 గ్రామాలనుంచి 500 మంది స్త్రీపురుషులు జిల్లా కలెక్టరు వద్దకు ఆకలియాత్ర వెళ్ళారు. 60 మంది స్త్రీలు, 70 ఏండ్లు వయస్సుగల వృద్ధులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

ఈ యాత్ర కడపకు 3 మైళ్ళు దూరానవున్న ఆలంఖాన్ పల్లెనుంచి ఊరేగింపుగా బయలుదేరి, కమలాపురం తాలూకాలో గంజి కేంద్రాలు, కరువు పనులు వెంటనే ప్రారంభించాలనీ, ప్రభుత్వ రుణాలు, నిర్బంధపు శిస్తు వసూళ్ళు వాయిదావేయాలని, సంజన్న, మల్లన్న గార్లపై పెట్టబడిన కేసును వుపసంహరించుకోవాలని నినాదాలు చేసుకుంటూ, ఉదయం 10 గంటలకు కలెక్టరు ఆఫీసువద్దకు చేరుకొని ఒక మెమొరాండం సమర్పించారు. శ్రీయుతులు యస్. శివరామిరెడ్డి (యం.యల్.ఎ.) కె. వెంకట్రామిరెడ్డి, ఆర్. చిన్న చెన్నారెడ్డి, యస్. అంకిరెడ్డి, పెద్ద చెన్నారెడ్డి, యంగటన్నగార్లు ఈ యాత్రకు నాయకత్వం వహించి నడిపారు.

తాలూకాలో క్షామ తీవ్రత

క్షామ తీవ్రతను గురించి లోగడ నుంచి అనేకమార్లు అర్జీలు, రాయబారాలు, మెమొరాండాల ద్వారా తెలియజేసినప్పటికి తమ తాలూకాను, సి. తరగతి ప్రాంతంగా జమకట్టి సహాయ కార్యక్రమాన్ని ప్రారంభించకుండా నిరాకరించినందుకు వారు తమ ఆందోళన ప్రకటించారు. తాలూకాలో నేడు క్షామపరిస్థితులుదారుణంగా వున్నాయని, వ్యవసాయ కూలీలు తిండికిలేక, పలసలు పొయ్యేందుకు మార్గం తోచక, చాలామంది భిక్షాటనలు ప్రారంభిస్తున్నారని, బీద, మధ్యతరగతి రైతులు, చేనేత కార్మికుల పరిస్థితిగూడా అధ్వాన్నమై పోయిందని మెమొరాండంలో తెలియజేయబడింది.

తాలూకాలో అవసరమైన ప్రతి గ్రామంలోనూ గంజికేంద్రాలు వెంటనే పెట్టాలని, అలిదోన, తలపనూరు చెర్వుల కట్టుకాల్వల పనిని ప్రారంభించాలని, చిన్నచెర్వులినుంచి గంగిరెడ్డపల్లె, పాలగిరి మీదుగా పులివెందులకు పొయ్యేరోడ్డు, పనిచేస్తూ నిల్చిపోయినటువంటి కొకటినుంచి హనుమవగుత్తికి, పోట్లదుర్తినుంచి మాలెపాడుకు వున్న రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలనీ, సంజన్న, మల్లన్న గార్లపై పన్నులు కట్టవద్దని రైతాంగాన్ని రెచ్చగొట్టారనే కారణంతో పెట్టబడిన కేసును ఉపసంహరించుకోవాలని, మెమొరాండంలో కోరారు.

కలెక్టరు సమాధానం

కలెక్టరు అందుకు సమాధానంగా 10 రోజుల్లో గంజికేంద్రాలు తెరిపించేందుకు ప్రయత్నం చేస్తానని, 10 రోజులతరువాత సాధ్యమయ్యేదీ, లేనిదీ తెలుపుతానని, సంజన్న, మల్లన్న గార్లపై వున్న కేసు విషయం విచారిస్తానని చెప్పారు. 10 రోజులకల్లా గంజికేంద్రాలు శాంక్షన్ చేయకపోయినట్లయితే, మళ్ళీ పెద్దయెత్తున వచ్చి మీ ఆఫీసులోనే సత్యాగ్రహం ప్రారంభిస్తామనీ యాత్రకు నాయకత్వం వహించిన ప్రతినిధివర్గంవారు మరొకతూరి హెచ్చరించారు. (వి. వి.)

చదవండి

పంచపర్వ ప్రకటన :

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య,

వెల : 0-6-0 మాత్రమే

దొన్నికోట గ్రామ పెత్తందార్ల అక్రమాలు

ఉచితంగా కట్టెలు, కుండలు రైస్తేనేగాని గంజి పోయరట

కదిరి ; మే 3

కదిరి (అనంతపురం) తాలూకా దొన్నికోట గంజికేంద్రాన్ని నడుపుతున్న పెత్తందార్లు చాల అక్రమాలు చేస్తున్నారని ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చిన తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. పాపిరెడ్డి గారు తెలియజేస్తున్నారు.

ఉచితంగా కట్టెలు, గంజి కాచే మట్టికుండలు తెస్తేనేకాని గంజిపోయమని మరతులుపెట్టి, పెత్తందార్లు బీద ప్రజానీకాన్ని పీడిస్తున్నారని ఆయన అంటున్నారు. ఆ గ్రామానికి చెందిన బీద ప్రజానీకం సుమారు 200 మంది ఇటీవల కదిరి తహశీల్దారు వద్దకువెళ్ళి పెత్తందార్లు తమకు చేస్తున్న అన్యాయాలను గురించి నివేదిస్తూ, గంజి కేంద్ర కమిటీని మార్చాలని కోరినప్పటికీ అధికారులు ఎలాంటిచర్య తీసుకోలేదని కూడ శ్రీ రెడ్డిగారు చెబుతున్నారు.

రామన్నచెరువు మరమ్మతు

ఎస్టేటు పరసనల్ అసిస్టెంట్ వద్దకు రాయబారం

చిత్తూరు మే 4

సరకల్లు (చిత్తూరు) గ్రామానికి చెందిన రామన్న చెరువులు వెంటనే రిపేరు చేయించాలనీ, అట్లు రిపేరు చేయించనిచో పరిసర ప్రాంతాలలో వున్న దాదాపు 2000 ఎకరాల భూమి సహారా ఎడారి మాదిరిగా వుంటుందనీ, తద్వారా తవనంపల్లి ఫిర్కా ప్రజలు నానాఅవస్థలకు లోనుకావలసివస్తుందనీ వివరిస్తూ శ్రీయుతులు రామయ్యపిళ్ళై, నాగరత్నమురెడ్డి, శేషయ్యనాయుడు గార్లు ఏప్రిల్ 30 వ తేదీన ఎస్టేటు పరసనల్ అసిస్టెంటు గారికి ఒక మెమొరాండం సమర్పించారు.

పత్రికలద్వారా ఈ విషయాలు తెలుసుకొన్నాను కాబట్టి ఈసంవత్సరంలోగానే తగినచర్య తీసుకుంటామని పరసనల్ అసిస్టెంటుగారు సమాధానమిచ్చారు.

లంచగొండితనం పట్ల గుంటకల్ రైల్వే కార్మికుల నిరసన

గుంటకల్, ఏప్రిల్ 30

"ధర్మవరం పి. డబ్ల్యు. ఐ. గుమాస్తా శ్రీ నెల్సన్ లంచగొండి అని బుజువు అయినప్పటికి ఇంతవరకు అతనిపై ఎట్టి చర్య తీసుకోలేదు. గుంతకల్లు కొత్త డి. ఐ. గారు వెంటనే తగుచర్య తీసుకోవాలి" అని కోరుతూ శ్రీ యం. గోవిందులుగారి అధ్యక్షతను గత నెల ఆఖరివారంలో ఇచటజరిగిన రైల్వేకార్మికుల సభ తీర్మానించింది. రాజమండ్రి కార్మిక నాయకులు శ్రీ పి. ఎ. కుమారన్ రైల్వే కార్మికోద్యమ విచ్ఛిన్నకుల నిజస్వరూపాలను బట్టబయలు చేశారు. శ్రీ పెర్మాండ్, శ్రీ గోవిందులు, రైల్వే కార్మికుల యిబ్బందులు గురించి మాట్లాడిన పిమ్మట 1949 లో పని నుంచి తొలగించబడిన రైల్వే కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, నేటి ఎస్. ఆర్. ఎంప్లాయీస్ యూనియన్ ఎస్. ఆర్. ఎం. తరఫున యూనియన్ లో ఏకగ్రీవంగా కార్మికుల సంక్షేమానికి పోరాడుతూందో ఆలోచించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని రైల్వే కార్మికులకు హెచ్చరిక జేస్తూ,తీర్మానాలు చేయబడినవి. (వి. వి.)

శ్రీ చంద్రరాజేశ్వర్రావు గారి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

మహోద్యమం కొనసాగిస్తోంటే కమ్యూనిస్టులం ప్రజలతోనే ఉండి ఆ ఉద్యమాన్ని యింకా ముందుకు తీసుకుపోయాం. అంగుచే రాష్ట్రానికి ఎవరు కృషిచేశారో, ఎవరు చేయ్యలేదో, ఉద్యమాన్ని సాగించిన ప్రజలకే తెలుసునని, చెప్పుకోవలసింది నాయకులు గాదని మనిని చేస్తున్నాను" అన్నారు శ్రీ రాజేశ్వర్రావుగారు.

ఎవరి వాయిద్యం వారిదే

ఆంధ్రరాష్ట్రి, రాజధాని విషయాల్లో కమ్యూనిస్టులు మొట్టమొదట నుండి ఒకే ఒక తాటిపై నిల్చునివున్నారని వివరించుతూ శ్రీ రాజేశ్వరరావు ఇలా అన్నారు.

"కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నా ఒకేమాట, ఒకే సిద్ధాంతంపైనిలబడతారు. తమిళనాడు కమ్యూనిస్టులుకూడా ఒకే త్రాడుపై నిల్చున్నారు. కాంగ్రెసు వారికిగాని, ప్రజాసోషలిస్టులకు గాని, కృషికార్ లోక్ పార్టీకి గాని అదేమీ అక్కర్లేదు. ఎవరి వాయిద్యం వారిదే. ఆంధ్ర కాంగ్రెసు వాదులు, ప్రజాసోషలిస్టులు "మద్రాస్ మాది" అంటే తమిళనాడు కాంగ్రెసు వాదులు, ప్రజా సోషలిస్టులు "తిరుపతి వెల్లూరు వరకు మాది" అంటారు. అంతేకాని వాస్తవిక పరిస్థితులతో నిమిత్తం లేదు. ప్రజాసోషలిస్టుల సంగతిమరీచిత్రగాఉంది. వారుపెట్టే ప్రతిమీటింగులో వారి కార్యక్రమము ఏమిటో చెప్పరు. కమ్యూనిస్టులను దూషించటమే వారి కార్యక్రమం. వారు, 'మేము కూడా ఆంధ్రరాష్ట్రం కోరుతున్నాం' అంటారు. కాని యిటీవల జయప్రకాశ్ నారాయణ హెచ్చరిక ముందుంచిన హంశాలలో కొన్ని భాషలు కల్గిన ఒక ప్రాంతానికి, ఒకే గవర్నరు ఒకే హైకోర్టు వుండాలన్నారు. అంటే ఆచరణలో భాషారాష్ట్రాలను వ్యతిరేకించారన్నమాట.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

"ఆంధ్ర ప్రజల శ్రేయస్సుకోసం కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ఏమిటో ప్రజల ముందే పెట్టాం. మా కార్యక్రమము కార్మికుని మొదలు మిల్లు యజమాని వరకు ఉపయోగపడేదే. నేటి తక్షణ సమస్యలను మా కార్యక్రమం పరిష్కరించగలదు. మొట్ట మొదట రాయలసీమకు ప్రాధాన్యత యివ్వాలి. హైదరాబాద్ కాలువ తవ్వాలి. కడప కర్నూలు కాలవ తవ్వాలి. నిరుపయోగమైన మద్యపాన నిషేధచట్టాన్ని రద్దుచేసి ఆ ఆదాయాన్ని ఈ ప్రాజెక్టులకై ఖర్చు చేయాలి. ప్రజల్లో కొనుగోలు శక్తిలేక పరిశ్రమలు క్షీణించుతున్నాయి. చేనేత పరిశ్రమ మొదలైన చేతివృత్తులు క్షీణించి పోతున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి వృద్ధి చేయాలి. పాలుదారీ శాసనం, వ్యవసాయ కూలీలకు కనీసవేతన శాసనం చెయ్యాలని, బంజర్లు వరికి సాగుకివ్వాలని కోరుతున్నాం. తెలుగులోనే చదువులు కోర్టు వ్యవహారాలు ఉండాలని కోరుతున్నాం. ఈ ప్రాతిపదికమీద ఎవరు ముందుకువస్తే వారిని మేము తప్పక బలపరుస్తాం.

కాని ఈనాయకుల కార్యకలాపాలు చూస్తుంటే ప్రజోపయోగకరమైన సమస్యలపై దృష్టికాక, అధికారం కోసం గుద్దులాటగా తయారవుతున్న సంగతి ప్రజలు చూస్తున్నారు. ఈ విషయం ప్రజలు సహించరని మాకు తెలుసు" అన్నారు.

శ్రీ రాజేశ్వర్రావుగారు తమ ఉపన్యాసం ముగించుతూ ప్రజలకు మేలు చేయ తలపెట్టకుండా, తమ పదవులు, స్వలాభాలు మాత్రమే చూసుకుంటూ ప్రజావుద్యమాలను అణచ పూనుకునే వారు పతనం అవటం తథ్యమని ఉద్ఘాటించారు. కమ్యూనిస్టులను అణచబూనుకున్న కాంగ్రెసుకు లోగడ ఏగతి పట్టిందో గుర్తుచేసి ప్రజా కార్యక్రమం చేపట్టిన కమ్యూనిస్టుపార్టీనే ప్రజలందరు బలపర్చాలని విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు శ్రీ బొలాగోనుగారు రాజమండ్రి ప్రజలు ఆంధ్ర రాష్ట్రోద్యమోద్యోగన సందర్భంలో వహించిన ఉజ్జ్వల పాత్రను ఉద్గడించారు.

విజయవాడలో ఆంధ్రరాష్ట్రి రాజధాని స్థాపించాలనీ, విశాఖపట్నం కార్మికులకు [illegible] పనులలోనికి తీసుకోవాలనీ, [illegible] ఎస్మా [illegible] నిర్బంధాన్ని [illegible] తీర్మానం చేశారు. [illegible] సందర్భంలో కార్మికులకు జరిగే అన్యాయాలను ప్రతిఘటించడంకోసం హైదరాబాద్ లోని కార్మిక సంఘాలు జాయింట్ [illegible]

తెలంగాణా

శ్రీ అరబిందో లక్ష్మీనారాయణ బహిరాగమనం

హైదరాబాద్, ఏప్రిల్ 5

శ్రీ అరబిందో లక్ష్మీనారాయణ గారు మే 4 వ తేదీన తమ 7 సంవత్సరాల అజ్ఞాతవాస జీవితం తరువాత బహిరంగంగా వచ్చారు.

వీరు హుజూరు నగరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్ర మహాసభ నిర్మాతల్లో ఒకరు. క్రిందటి అసెంబ్లీ సమావేశంలో ఎలాంటి వారంట్లు లేవని శ్రీ బిందూ ప్రకటించినవారిలో వీరు ఒకరు. (వి. వి.)

అసెంబ్లీ ప్రకటన పాటించబడుతుంది

కమ్యూనిస్టులపై కేసుల విషయమై ముఖ్యమంత్రి

హైదరాబాద్, మే 4

నిన్నటి రోజున తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ నాయకులు హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారిని కలుసుకొని అసెంబ్లీలో కేసులు లేవని చెప్పినవారివైనే కేసులు పెట్టడానికి అనుమతి తెలిపారు.

ముఖ్యమంత్రి అసెంబ్లీలో కేసులు లేవని ప్రకటించినవారిని గురించి ఇప్పుడు మాట్లాడేమీ వుండదని హామీ యిచ్చినట్లు తెలుస్తూంది. అయితే ఇంతవరకు అరెస్టయినవారి విషయమై ఎంక్వయిరీలు జరగవచ్చునన్నారట.

కంట్రాక్టు పద్ధతికి హమాలీల అసమ్మతి

సికింద్రాబాద్‌లో 400 మంది సమ్మె

హైదరాబాద్, మే 4

సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలోని 400 మంది హమాలీలు నేటి నుదయం సమ్మెచేశారు.

రైల్వే కంట్రాక్టర్లు హమాలీలను సంతకాలకొరకు 'ఇబ్బందిపెట్టడం', 'లంచాల' నడగడం చేస్తున్నారనీ, దానికి అసమ్మతిగా ఈ సమ్మె జరుగుతూందనీ "రైల్వే ఎంప్లాయీస్ యూనియన్" కార్యదర్శి శ్రీ మల్లి ఖార్జునరావుగారు చెప్పారు.

నిజాం రైల్వేను కేంద్రం తీసుకొన్న తర్వాత రైల్వే హమాలీలకు, బార్గు కూలీలకు కంట్రాక్టర్ల పెత్తనం ఏర్పరచ బడింది. కంట్రాక్టర్లు తమకు లొంగి వుండేటందుకు ఒప్పందాలను చూపుతూ సంతకాలు పెట్టాలని హమాలీలను నిర్బంధిస్తున్నారు.

ఆవిధంగా సంతకాలు పెట్టడానికి నిరాకరించిన 8 మంది హమాలీలను నాంపల్లి రైల్వేస్టేషను కంట్రాక్టరు పనినుంచి తొలగించాడు.

ఈ కంట్రాక్టర్ల పద్ధతి కార్మికులలో చాల ఆందోళన కలిగిస్తూంది.

— [ఎ. ఎస్. ఎస్.]

సమ్మె పోరాటానికి కార్మికుల సంసిద్ధత

హైదరాబాద్ పబ్లిక్‌వర్క్సు కార్మికుల సర్వసభ్య సమావేశం తీర్మానం

హైదరాబాద్, మే 4

నారాయణ గూడాలోని ఏపులున్ డెమాక్రటిక్ ఫ్రంట్ కార్యాలయంలో మే 3 వ తేదీన పబ్లిక్‌వర్క్సు శాఖ కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ సత్యనారాయణ రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. రామగుండం, సర్చేఖాన్, తాజ్‌గ్లాసు, హిమాయత్ సాగర్ వ్యవసాయ క్షేత్ర కార్మికుల పోరాటాలకు సానుభూతి తెలుపుతూ, కార్మికులపై ప్రయోగింప బడుతున్న నిర్బంధ విధానాలను నిరసిస్తూ సభలో ఒక తీర్మానం చేయబడింది.

అఖిల హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుతో సహాయనిరాకరణాన్ని ప్రకటించి, ప్రభుత్వంతోనూ, కార్మికవిద్రోహం చేస్తున్న కాంగ్రెసుతోనూ చేతులు కలపడానికి సందేహించని జాయింట్ ఎక్షన్ కమిటీ నిర్ణయాన్ని నిరసిస్తూ తీర్మానం చేశారు. [illegible] సందర్భంలో కార్మికులకు జరిగే అన్యాయాలను ప్రతిఘటించడంకోసం హైదరాబాద్ లోని కార్మిక సంఘాలు జాయింట్ ఎక్షన్ కమిటీని ఏర్పరచాయి. జాయింట్ కమిటీలో సోషలిస్టులది ప్రాముఖ్యత. ఆ కమిటీ అఖిల హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌తో సహకారాన్ని నిరాకరిస్తూ ప్రకటించింది.]

మూడవ తీర్మానం పబ్లిక్ వర్క్సు కార్మికుల మూల జీతాలు, భత్యాలు మొదలగువానిని నిర్ణయిస్తూంది. ఆ నిర్ణయాలను గురించి, అధికారులతో సంప్రతించి, వారు అంగీకరించకపోతే సమ్మె నోటీసు నివ్వటానికై కార్యవర్గానికి అధికారం ఇవ్వబడింది.

బళ్లారి నగరం ఆంధ్రులదే

హైదరాబాద్ ఫ్రంట్ పార్టీ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, మే 4

హైదరాబాద్ శాసన సభలో పీపుల్స్ డెమాక్రటిక్ ఫ్రంట్ పార్టీ కార్యదర్శి శ్రీ గుండవరపు హనుమంతరావు బళ్లారి తాలూకా సమస్యను ఆంధ్రులు, కన్నడిగులు సహకారం, సుహృద్భావంతో పరిష్కరించుకోవాలని హెచ్చరిస్తూ ప్రకటిస్తున్నారు.

"జనాభా లెక్కలనుచూస్తే బళ్ళారి తాలూకాను ఆంధ్రలో కలపడం ఉచితం అని తోచదు. ఆంధ్రులు అధిక సంఖ్యలో వున్న బళ్ళారి నగరాన్ని మైసూరులో చేర్చాలనడమూ సబబు కాదు. బళ్ళారినగరాన్ని, రూపనగుడి, మోకాఫిర్కాలను ఆంధ్రరాష్ట్రంలోను మిగిలిన బళ్ళారి తాలూకాను మైసూరుతోను చేర్చడమే ఉచితమనిపిస్తుంది.

"దేశాన్ని భాషా ప్రాతిపదికపై విభజన చేయాలంటే సరిహద్దులలో వున్న సోదరులు తమ సమ్యలను శాంతంగా సానుకూలంగా పరిష్కరించుకోవడం అవసరం."

20 మంది ఫారమ్ కార్మికుల అరెస్టు

హైదరాబాద్, మే 4

హిమాయత్ సాగర్ ఫారమ్ కార్మికులు 20 మందిని నేడు పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఆరుమంది స్త్రీలు.

వ్యవసాయఫారమ్ కార్మికసంఘ కార్యకలాపాలలో పాల్గొంటున్నారని ఫారమ్ మేనేజరు కొంతమంది కార్మికులను పనులనుంచి తొలగించారు. ఆ నిరంకుశ చర్యకు వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

[ఎ. ఎస్. ఎస్.]

తెలంగాణా ఉరిశిక్షలు రద్దుచేయాలి

సర్వాపురం తాలూకా యువజనసంఘం విజ్ఞప్తి

పాలకొల్లు, మే 4

ఇటీవల తెలంగాణాలో విధింపబడిన ఉరిశిక్షలు రద్దుచేయాలనీ, తెలంగాణాలో నిర్బంధపరిస్థితులు ఆపి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరుతూ సర్వాపురంతాలూకా యువజన కార్యవర్గం తీర్మానించింది. సమావేశానికి శ్రీ అల్లూరి వెంకట్రాజు అధ్యక్షత వహించారు. విజయవాడలోనే ఆంధ్ర రాజధాని ఏర్పరచాలని కూడా తీర్మానించారు.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ యిదా

గుంటూరు, మే 5

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఇదివరకు ప్రకటించిన తేదీలలో గాక మే 22 నుండి 25 వరకు పరుచూరులో జరుగుతుందని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ తెలుపుతోంది.

ఆంధ్రరాష్ట్ర ఐక్యక్షామ నివారణ కమిటీ సమావేశం

మే 17 న విజయవాడలో

విజయవాడ, మే 4

ఆంధ్రరాష్ట్రి ఐక్యక్షామ నివారణ కమిటీ కార్యదర్శి శ్రీ వై. బి. కృష్ణారావు గారు క్రింది ప్రకటన చేస్తున్నారు :

ది 17-5-53 వ తేదీ సాయంకాలం 6 గంటలకు విజయవాడ సంఘ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

క్షామ ప్రాంతాలనుండి యీ ఏడు కూడా కరువు తీవ్రరూపం ధరించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. గత ఏడాది వలెనే యీ ఏడు కూడా ఏదోకొంత సహాయం పంపడం అవసరమని రాయలసీమ జిల్లాలలోని మిత్రులు కోరుతున్నారు. ఈ పరిస్థితులలో మన కర్తవ్యంఏమిటోనిర్ణయించడానికికమిటీ సమావేశం అవసరం. కాన కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరు కాగోరుతున్నాను.

ఎజెండా : కార్యదర్శి నివేదిక. జమా ఖర్చులు: క్షామ ప్రాంతాల రిపోర్టులు, సంఘ కర్తవ్యం, సంఘ నిధిలో మిగిలివున్న సొమ్మును క్షామ ప్రాంతాలకు కేటాయించటం, ఇతర విషయాలు.

రేడియో

మే : 8 శుక్రవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాస్ వలె; 7-30 మద్రాస్ వలె; 8-0 (ఆం. వా); **మధ్యాహ్నం : 1-0** మద్రాస్ వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0 గానసుధ; **సాయంత్రం : 5-30** కె. మస్తానయ్య : నాదస్వరం; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-15 సంగీతశిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 నేసెంబుకు బ్రతకాలి ? రూపకం; 7-45 పంచవర్ష ప్రణాళిక, చర్చ; 8-0 అపురూపగేయములు; 8-15 అయ్యగారి సోమేశ్వరరావు ; వీణ; క్రొవ్విడి హనుమంతరావు మృదంగం; 9-0 (ఆం. వా); 9-15 వాద్యబృందం; 9-30 సమాప్తి.

మద్రాసు(బి) (270.8 మీటర్లలో)

ఉదయం : 7-0 (తె. వా); 7-15; నాదస్వరం; 7-30 సరోజ; **మధ్యాహ్నం : 12-0** కార్మికుల కార్యక్రమం; 12-30 లక్ష్మి; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీత మంజరి; 1-50 (తె. వా); 2-0 వయొలిన్; 2-10హిందీ పాటలు; 2-30 రామనాటకం; 4-0 కె. వెంకట స్వామిరాజు : గోటు వాద్యం; 4-30 పాశ్చాత్య సంగీతం; **సాయంత్రం : 5-30** బాంజో 6-15 వయొలిన్; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ప్రసంగము (కన్నడము) 7-45 రాగం, తానంపల్లవి 9-30 యు. ఆర్. జీవరత్నం; 9-45 తిరుప్పుగళ్; 10-0 శాస్త్రీయసంగీతము; 10-30 సమాప్తి.

హైదరాబాదు (411.0 మీటర్లలో)

ఉదయం : 7-0 (తె. వా); 7-15 ఎస్. కె. సుందరాచార్య, 7-45 అమానుల్లాఖాన్; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 బన్వరీలాల్; 8-45 ఎ. ఎమ్. గాడ్‌బోలే : బాన్సురీ; 8-55 అమానుల్లాఖాన్; **మధ్యాహ్నం: 12-30** గీత్, ఘజల్; 12-50 (మ. వా); 1-0 తంత్రకారి; 1-10 టి. సూర్యకుమారి; 1-25 ఎమ్. సౌమిత్రి; 1-35 వాద్యలహరి; 1-50 (తె. వా); **సాయంత్రం : 5-30** మరాటీలో కార్యక్రమము; 6-0 ఎ. ఎమ్. గాడ్‌బోలె; బాన్సురీ; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 అమానుల్లాఖాన్; 6-35 బన్వరీలాల్; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా); 8-0 (ఉ. వా); 8-15 ఎ. ఎమ్. గాడ్‌బోలె బాన్సురీ; 8-20 బన్వరీలాల్; 8-30 మీరు కోరినపాటలు; 9-0 (ఆం. వా)

9-15 ఇంక్రిమెంటు నాటిక, రచన : చక్రపాణి; 9-35 గానసుధ; 9-45 ఎస్. కె. సుందరాచార్య; 10-15 సమాప్తి.



కొత్తమాటల్లో పాతవాదన

కొరియా ఖైదీలను ఎక్కడివారిని అక్కడే ఉంచేందుకు అమెరికా సూచన

పాన్‌ముంజాన్, మే 6

ఈవేళ కొరియా యుద్ధ విరమణ సంప్రదింపుల్లో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు విలియమ్ హారిసన్, తమ స్వస్థానాలకు పోనంగీకరించని యుద్ధ ఖైదీలను గురించి ఒక క్రొత్త సూచన చేశాడు. యుద్ధ విరమణ అమలు జరిగిన వెంటనే కొరియన్ యుద్ధ ఖైదీలనందరినీ తప్పనిసరిగా విడుదలచేసి, ఎవరికి ఇష్టంవచ్చిన చోట వారిని నివాస మేర్పరుచుకో నివ్వాలని ఈ సూచన. ఈ ప్రతిపాదనను ఉత్తర కొరియా ప్రతినిధి వర్గ నాయకుడు జనరల్ నామ్ ఇర్ నిరాకరించాడు.

ఈ ఖైదీలకు ఇప్పటి తమ అనుమానాలను తొలగించుకు నేందుకు తగినవ్యవధి, అవకాశాలు కలిగించాలన్న సమస్య మీదనే ఇప్పటి ప్రతిష్టంభన ఏర్పడింది. అమెరికన్లు ఈవేళ చేసిన కొత్త ప్రతిప్రతిపాదన వీరికి అవకాశం కలిగించదు.

నిన్నటి చర్చ

ఇప్పట్లో తమ స్వస్థానాలకు పోనంగీకరించని కొరియన్ యుద్ధఖైదీలబాధ్యతి ఏ దేశానికి వప్పగిస్తే, ఆ దేశానికి ఆఖైదీలను తరలించాలన్న సమస్య ప్రధానమనీ, అలా వారిని కొరియానుండి తరలించకుండా దక్షిణ కొరియాలోనే ఉంచితే వారి అనుమానాలు, అపోహలు తొలగే అవకాశం ఉండదనీ, ఉత్తర కొరియా ప్రతినిధివర్గం నిన్నటి చర్చలలో గట్టిగా వాదించింది. ముందు ఈ సమస్య లేవిన తరువాతనే, వీరి బాధ్యత పాకిస్తాన్‌కో, మరోదేశానికో వప్పగించాలనేది చర్చించాలని అంటున్నారు.

ఉత్తర కొరియన్ ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ నామ్ ఇర్, అమెరికన్ ప్రతినిధులను మూడు ప్రశ్న లడిగాడు:

(1) స్వదేశాలకు పోనొల్లని యుద్ధ ఖైదీల మీద అమెరికన్ మిలిటరీ అధికారుల పెత్తనం లేకుండా చేయడానికి ఏమి చేస్తారు? (2) ఈ యుద్ధఖైదీల శిబిరాలు తటస్థదేశపు అజమాయిషీకి వప్పగించే పద్ధతి ఏమిటి? (3) ఆ శిబిరాల్లో శాంతి భద్రతల రక్షణ మార్గమేమిటి?

అమెరికన్ల వితండవాదం

అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు హారిసన్ నిన్న జరిగిన చర్చల్లో కూడా యీ సూచనను పూర్తిగా నిరాకరించాడు. నామ్‌ఇర్ అడిగిన ప్రశ్నలకుసమాధానం చెప్పలేదు. ఈ ఖైదీలను కొరియానుండి తరలించబూనుకుంటే, వారు ప్రతిఘటిస్తారు, ఆత్మ హత్యకు కూడా పూనుకుంటారని నిన్న వాదించిన ధోరణినే ఈవేళకూడా ప్రదర్శించాడు.

పైగా, ఉత్తర కొరియన్లకు యుద్ధ విరమణ ఇష్టం లేదు - అందువల్లనే వారు చర్చలను అనంతంగా పొడిగిస్తున్నారని హారిసన్ నిందారోపణకు పూనుకున్నాడు. యుద్ధ విరమణ సంప్రదింపులు తిరిగి ప్రారంభమయినప్పుడు, సత్ఫలితం ఉంటుందని అనుకున్నదంతా వట్టి అడియాసక్రింద తేలుతూందట.

భారతదేశంలో విదేశవర్తక సంస్థలు

న్యూఢిల్లీ, మే 5

భారతదేశంలో 1947 జులై నుంచి 1952 డిసెంబరు లోపున విదేశవాణిజ్య సంస్థలేవీ కూడా భారతీయులకు అమ్మబడలేదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ యం. సి. షా నేడు ప్రజాసభ ప్రశ్న సమయంలో వెల్లడించారు. కాగా ఆకాలంలో 12 వర్తకసంస్థలు ఎత్తివేయబడ్డాయని ఆయన అన్నారు. ఇది ఇలావుండగా అదేకాలంలో 8 కోట్ల 30 లక్షల రూపాయిలు కొత్త పెట్టుబడి రూపంలో విదేశాలనుంచి ఈ దేశానికి వచ్చాయనికూడా ఆయన వివరించారు.

బ్రిటిష్ రాణి పట్టాభిషేక బహిష్కరణ

న్యాసాల్యాండ్ ముఖ్యుల నిర్ణయం

లండన్, మే 5

న్యాసాలాండ్‌లోని వివిధ తెగల నాయకుల సుప్రీం కౌన్సిల్, ఎలిజబెత్ రాణి పట్టాభిషేకాన్ని బహిష్కరించాలని తీర్మానించింది

మధ్య ఆఫ్రికాలోని బ్రిటిష్ వలస దేశాలయిన ఉత్తర, దక్షిణ రొడీషియాలను, న్యాసాలాండును కలిపి ఒకే సమాఖ్యగా నిర్మించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించుకుంది. ఈ నిర్ణయం ఈ మూడు దేశాల ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం కాబట్టి ఆ ప్రయత్నం మానుకోవలసిందిగా, మూడు దేశాల ప్రముఖులు బ్రిటిష్ ప్రభుత్వానికి, నేరుగా ఎలిజబెత్ రాణికి నివేదించుకున్నారు. కాని, లాభం లేకపోయింది. ఇందుకు తమ తీవ్ర నిరసన సూచకంగానే న్యాసాలాండు నాయకులు పై తీర్మానం చేశారు.

కన్నడ రాష్ట్ర నిర్మాణం మైసూరు వైఖరిలో మార్పు

ప్రజాసభలో శ్రీ దాతార్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 5

కర్ణాటక రాష్ట్ర నిర్మాణం విషయంలో మైసూరు ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చిన విషయం భారత ప్రభుత్వానికి తెలుసునని నేడు హోంశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ స్టేట్స్ కౌన్సిలులో ప్రశ్న సమయంలో వెల్లడించారు.

శ్రీ దాతార్ కన్నడ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కక్కిలయ్య ప్రశ్నకు జవాబిస్తూ పై విధంగా ప్రకటించారు. కర్ణాటక రాష్ట్ర నిర్మాణ విషయంలో కన్నడ ప్రజలు కొంత ఆందోళన చేస్తున్నమాట నిజమేనని ఆయన అనగానే కొంత ఆందోళన మాత్రమేనా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు. కొంత అంటే "బాగానే అని అర్థంలెండి"అని శ్రీ దాతార్ జవాబిచ్చారు.

ఈవిషయంలో ఇటీవల ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనలో అంతా స్పష్టంగా వివరించబడివుందనీ, ఇటీవల మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య చేసిన ప్రకటననుబట్టి మైసూరు ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు భారత ప్రభుత్వం గ్రహించిందని శ్రీ దాతార్ వాకొన్నారు.

శ్రీ షణ్ముఖం చెట్టి కాలధర్మం

కోయంబత్తూర్, మే 5

ఇండియా ప్రభుత్వ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టి నేటి సాయంత్రం 6 గంటలకు ఇక్కడ కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

తీవ్రమైన రక్తపు పోటుతో,గుండె జబ్బుతో శ్రీ షణ్ముఖం చెట్టి 2 నెలలుగా బాధపడుతూ ఇంటివద్దనే వున్నారు. ఆయనకు వయోవృద్ధురాలైన తల్లి, భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు సోదరులు వున్నారు.

మద్రాసును కోరినప్పుడే శ్రీబాగ్ ఒడంబడిక ఉల్లంఘన

కాంగ్రెసు వైఖరిపై కళావారి ప్రకటన

విజయవాడ, మే 6

మద్రాసు నగరం ఆంధ్రరాష్ట్రంలో వుండాలని, రాజధానిగాకూడా ఆనగరమే కావాలనీ కోరిన పార్టీలన్నీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుతో సహా శ్రీ బాగ్ ఒడంబడికను వుల్లంఘించాయని శ్రీ కళా వెంకట్రావుగారు నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ కళా వెంకట్రావుగారు బళ్లారి నుండి నేటి ఉదయం యిచ్చట కు వచ్చారు. బళ్ళారి భవిష్యత్తు విషయంలో జస్టిస్ మిశ్రా ఆంధ్రులకు న్యాయమైనరీతిగా వ్యవహరిస్తారనే ఆశ భావాన్ని ఆయన వెల్లడించారు.

పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ కళా వెంకట్రావుగారు యిలా అన్నారు:

"కాంగ్రెసువాది యైన ప్రతివ్యక్తీ శ్రీ బాగ్ ఒడంబడికను గౌరవించి తీరాలనేదే నా అభిప్రాయం. కాని ఏనాడైతే ఆంధ్ర కాంగ్రెసు మద్రాసు నగరం కావాలని కోరిందో ఆనాడే అది శ్రీబాగ్ ఒడంబడికనుఉల్లంఘించింది. ఒక్క కాంగ్రెస్ మాత్రమేగాక, మద్రాసు కావాలని కోరినపార్టీలన్నీ వుల్లంఘించాయనే నా అభిప్రాయం. నేనుమాత్రం మొదటినుంచి మద్రాసు మనకు రాదనే అభిప్రాయంలో వున్నాను."

విశ్వవిద్యాలయం వున్నచోట రాజధాని వుండరాదన్న శ్రీబాగ్ ఒడంబడిక సూత్రంపై మీరేమంటారు అని ప్రశ్నించగా, శాశ్వత రాజధాని విషయంలో మాత్రమే అది వర్తిస్తుందనీ, తాత్కాలిక రాజధాని విషయంలో అది వర్తించనవసరంలేదనీ ఆయన అన్నారు.

రాజధాని నిర్ణయంపై కాంగ్రెసు పార్టీ సభ్యులకు ఆదేశము ఎందుకని ప్రశ్నించగా ఆయన యిలా అన్నారు:

"ఇప్పుడు కాంగ్రెసు పార్టీలో అసోసియేట్ సభ్యులు కూడా వున్నారు. వారు పార్టీ ఆదేశాన్ని పాటిస్తారో లేదో చూడాలి.

ఇప్పుడు గనుక పాటించనట్లయితే, రేపు మంత్రివర్గం ఏర్పడిన పిమ్మట కూడా వారు పార్టీ ఆదేశాలను పాటిస్తారనే గ్యారంటీ ఏమిటి?"

గ్రీస్ సరిహద్దులో ఘర్షణలు

ఏథెన్సు, మే 5

గ్రీస్ సరిహద్దునదిఅయిన మారిట్సా (ఎర్రాస్) లోని చిన్నదీవిగ్రామాలలో గ్రీకులపై అయిదారుగురు బల్గేరియా సైనికులు కాల్పులు సాగించారని గ్రీకు సైనికాధికారుల ద్వారా తెలియవస్తూంది.

గత నెలలో సరిహద్దులో దాక్కుని కవ్వింతకుగురవుతున్న తమ సైనికశాఖలవారిని కాల్చివేయరని గ్రీకువాళ్లూ పంచారు.

సరిహద్దులలో "అనుమానాస్పదంగా" తిరుగుతున్న బల్గేరియన్లనైన గ్రీకు సరిహద్దు కాపలాదార్లు మోర్టార్ పేరంగులు పేల్చినట్లు పత్రికలు ప్రకటించాయి.

ఇంతవరకు ఎవరూ చనిపోలేదట. గ్రీకు రక్షణశాఖా మంత్రి ఒకప్రకటన చేస్తూ, బల్గేరియా సరిహద్దు అధికారులకు తాము అనుమతి తెలియజేశామని చెప్పారు.

యూరప్, ఆసియాదేశాల్లో మిలిటరీ జోక్యానికి అమెరికాప్లాను

ఇంతవరకూ అగు యుద్ధ వ్యయంలో 40% అమెరికా భరిస్తుందట

వాషింగ్టన్, మే 5

యూరప్, దూరప్రాచ్య, పశ్చిమ ఆసియా, దక్షిణ అమెరికా దేశాల్లో ఈ సంవత్సరం అమెరికా ఆధ్వర్యాన మిలిటరీ శిక్షణ, నిర్మాణం వగైరా కార్యక్రమాలు సాగించేందుకు 580 కోట్ల డాలర్ల మిలిటరీ సహాయక ప్రణాళికను ఐసెన్‌హోవర్ ప్రభుత్వం తయారు చేసింది.

దీన్ని ఈవేళ అమెరికా శాసనసభ ఉభయ సభల విదేశాంగ ఉపసంఘాల సంయుక్త సమావేశంలో, ఐసెన్‌హోవర్ తరఫున, పరస్పర సహాయక శాఖామంత్రి హెరాల్డ్ స్టాసెన్ ప్రతిపాదించాడు.

ట్రూమన్ తయారుచేసిన ప్రణాళిక కన్నా ఇది 180కోట్ల డాలర్లుతక్కువట.

వివరాలు

ఈ 580 కోట్ల డాలర్ల ఖర్చులో 400 కోట్లకు పైగా మిలిటరీ సహాయం, మిలిటరీ తరఫీదు క్రింద ఖర్చు పెట్టబడుతుందని స్టాసెన్ వివరించాడు. దీనిలో 253 కోట్లు యూరప్ దేశాలకు, 100 కోట్లు దూరప్రాచ్యదేశాలకు, సుమారు 45 కోట్లు పడమటి ఆసియాకు, రెండు కోట్లు దక్షిణ అమెరికా దేశాలకు కేటాయించబడిందన్నాడు.

బ్రిటన్ రక్షణ సన్నాహాలకు ప్రత్యక్ష సహాయం ఈ సంవత్సరంలో సగానికి తగ్గిస్తారట. వచ్చే సంవత్సరం మరికొంత తగ్గించి, దాన్ని త్వరలో పూర్తిగా ఆపివేస్తారట.

ఈ ప్రణాళికవల్ల డాలర్ల నిలవలో వచ్చే తరుగుదలను విమానాల, తదితర యుద్ధపరికరాల సప్లయికి కాంట్రాక్టు పుచ్చుకోవడం ద్వారా పూడ్చుకుంటారట.

ఇండో చైనా యుద్ధానికి 40 కోట్లు

ఇండోచైనాలో ఫ్రెంచి వారికి ఆయుధాలు, నిపుణుల సప్లయి క్రింద 40 కోట్లు ఖర్చు పెడతామని స్టాసెన్ అన్నాడు.

ఇంతేకాకుండా, ఫ్రెంచి సేనల కోసం ఫ్రాన్సులో ఆయుధాలు తయారుచేసేందుకు 10 కోట్లు ఖర్చు పెడతారట.

ఇండో-చైనాలో ఫ్రెంచివారుసాగిస్తున్న యుద్ధవ్యయంలో నూరింట 40 వంతులకుపైగా ఏదో ఒక రూపంలో తానే భరించడానికి అమెరికాప్రభుత్వం నిశ్చయించిందని స్టాసెన్ వివరించాడు.

ఇండియా మొదలైన దేశాలకు చతుస్సూత్ర ప్రణాళిక క్రింద అందజేసే సహాయం, మధ్యప్రాచ్య దేశాలకు సహాయం వివరాలను తెలిపాడు.

ఈ ప్రణాళికను బలపరుస్తూ, విదేశాంగ మంత్రి డల్లెస్, "సోవియటు దురాక్రమణ ప్రమాదం" ఇంకా తీవ్రంగా ఉంది కాబట్టి ఇది అవసరమన్నాడు. దీనివల్ల ఇండో చైనాలో పరిస్థితులు మారగలవనీ, ఆగ్నేయ ఆసియాలో "కమ్యూనిస్టు ఉపద్రవాన్ని" అరికట్టగలమని ఆశ చూపించాడు.

తన ప్రణాళికను ప్రవేశపెడుతూ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పంపిన ఉపన్యాసంకూడా ఇదే ధోరణిలో సాగింది.

"సోవియట్ శాంతియుత లక్ష్యాలను స్వీకరించిందనేందుకు ఆధారాలు లేవు. అలాంటి నిదర్శనలు క్రియారూపంలో కనబడేవరకు తగినంత బలం సేకూర్చుకోవాలి. ఇది నగ్న సత్యం. అమెరికా, దాని మిత్రులు ఇంకా అనేక సంవత్సరాల వరకు సైనిక బలాన్ని పెంపొందించుకో వలసి ఉంటుంది"అని అన్నాడు. "ఇంతకన్నా ఇంకా ఎక్కువ చేయవలసి ఉంటుంద"ని కూడా అన్నాడు.

"ఈ కార్యక్రమం ఏయే దేశాలకు వర్తిస్తుందో, అవన్నీ దీని ద్వారా సుఖవంతమైన భవిష్యత్తును నిర్మించుకోగలవ"ని ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఆయన ఇంకా యిలా వివరించాడు:

"నిన్న రాత్రి రెండున్నర గంటలకు అయిదారుగురు సైనికులు గామాద్వీపం పైకివచ్చారు. వారితో ఇంకో పదిహేను మంది ఇతరులు కూడా ఉన్నారు. గ్రీకు కాపాలాదార్లు వారిపై తుపాకులు పేల్చారు. తర్వాత బల్గేరియన్లు తిరిగి సమావేశమవుతున్నట్లు కనిపెట్టి మరొక సారి కాల్పులు సాగించారు. బల్గేరియన్లు తిరిగి కాల్పులు సాగించలేదు. కాని అదీవిపైనే ఉన్నట్టు కనపడుతూంది."

సింధు గవర్నర్‌గా ఫజ్లుల్ హక్

కరాచీ, మే 5

అవిభాజ్య బెంగాల్‌కు ప్రధానిగా ఉండిన ఫజ్లుల్ హక్ సింధ్ గవర్నర్‌గా నియమింపబడతాడని రూఢిగా తెలుస్తోంది. అధికార ప్రకటన త్వరలోనే వెలువడుతుంది.

గత వారం మియాం ఆముద్దీన్ సింధ్ గవర్నరు పదవిని వదలి పాకిస్తాన్ పంజాబ్ గవర్నర్ పదవిని స్వీకరించాడు. పంజాబ్‌లో మొదట గవర్నర్ పరిపాలన ఏర్పడి,తర్వాత కొన్నాళ్ళకు ఎన్నికలు జరుగుతాయని కరాచీలో వదంతిగా వుంది.

నెహ్రూ రైలును ప్రేల్చివేసేప్రయత్నం

ఒకగారేదని హోంశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మే 5

నిన్న ఉదయం ప్రధాని నెహ్రూ బొంబాయికి ప్రయాణం చేస్తున్న రైలును ప్రేల్చివేయడానికి ప్రయత్నం జరిగిందన్న వార్త నిరాధారమని దేశీయ వ్యవహారాలశాఖ నేడొక ప్రకటన చేసింది.

బొంబాయికి 36 మైళ్ళ దూరంలో కళ్యాణ్ ప్రాంతంలో రైల్వేలైనుపై బాంబును పోలిన వస్తువు ఒకటి నెహ్రూ రైలు అటు వెళ్ళడానికి ముందు కనుక్కోబడింది. ప్రధాని రైలును ప్రేల్చివేయడానికి ఈ"బాంబు" వుంచబడినట్టు వార్తలు ప్రకటించబడ్డాయి.

దీనిపై దేశీయ వ్యవహారాల శాఖ పై ప్రకటనచేస్తూ, ఆ "బాంబు" ను ప్రేలుడుశాఖ నిపుణుడు పరిశీలించి, దానిని పెద్దపైపు టపాకాయగా వర్ణించాడని, అది ప్రేలినా రైలుకుగాని, రైల్వే లైనుకుగాని ఎట్టి ప్రమాదం జరిగివుండదని ఆయన తెలిపాడని పేర్కొన్నారు.

జబ్బల్‌పూర్‌లోని కేంద్ర ఆర్డినెన్సు డిపోలలో కార్మికులు బ్యాలట్ ద్వారా సమ్మెనిర్ణయం తీసుకున్నారు.

కాంగ్రెస్ - ప్రజాసోషలిస్టు పార్టీల మిలాఖత్

పార్లమెంటుకు కృపలానీ ఎన్నికకోసం కాంగ్రెసుపార్టీ అభ్యర్థి ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 5

బీహార్‌లోని భాగల్పూర్ -పూర్నియా నియోజకవర్గాన్నుండి ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ పోటీ లేకుండా పార్లమెంటుకు ఎన్నుకో బడేందుకు వీలుగా ఆ నియోజకవర్గంలో కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తమ అభ్యర్థిని పోటీనుండి ఉపసంహరించు కొనేందుకు నిశ్చయించినదని తెలుపుతూ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బల్వంత్‌రాయి మెహతా నేడు ప్రకటన జేశారు.

ఈసందర్భంలో శ్రీ బలవంతరాయి మెహతా చేసిన ప్రకటనలో యిలా ఉంది:

జనరల్ ఎన్నికల్లో భాగల్పూర్ నియోజకవర్గంనుండి శ్రీ అనుపలాల్ మెహతా కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందారు. ఆయనకు 1,59,358 ఓట్లు రాగా ఆయనతో పోటీ చేసిన సోషలిస్టుఅభ్యర్థికి 99647ఓట్లువచ్చాయి.ఐతే మరొక అభ్యర్థి నామినేషన్ పత్రం అక్రమంగా నిరాకరింప బడినదన్న కారణంచేత ఎన్నికల ట్రిబ్యూనల్ ఈ ఎన్నికను రద్దుచేసింది.

మరల జరుగబోతున్న ఉపఎన్నికలో అనుపలాల్ మెహతానే తన అభ్యర్థిగా కాంగ్రెసు నిలబెట్టింది. ఆ విధంగానే ఆయన తన నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.

ఇంతలో తమ నాయకుడైన ఆచార్య కృపలానీ పోటీలేకుండా ఎన్నుకో బడేందుకుగాను వీలైతే కాంగ్రెసు అభ్యర్థిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ ఒక ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు కాంగ్రెసును అభ్యర్థించడం జరిగింది.

వారి అభ్యర్థన ననుసరించి తన అభ్యర్థిని ఉపసంహరించుకోడానికి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిశ్చయించింది. ఇంకకవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా బీహార్ రాష్ట్ర కాంగ్రెసుకు ఆదేశాలు పంపించబడినాయి.

వెంకట్రామన్‌పై ఆరోపణలు

జస్టీ రిపోర్టు ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, మే 5

భారత ప్రభుత్వ మాజీ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఎ. వెంకట్రామన్‌పై ప్రభుత్వం మోపిన ఆరోపణలను విచారించిన కలకత్తా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సర్ ఆర్థర్ ట్రెవర్ హారిస్ తన రిపోర్టును ఇండియా ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టులవలలో పడుతున్నారట

మలయా విప్లవకారులకు టెంప్లర్ హితబోధ!

సింగపూర్, మే 5

కమ్యూనిస్టులుకాని విప్లవ కారులను తమకు లొంగిపోవలసిందని విజ్ఞప్తిచేస్తూ సర్ గెర్లాండు టెంప్లర్, మలయా అడవులలో తన సంతకంతో కూడిన లక్షలాది రక్షణ హామీపత్రాలను విమానాల ద్వారా వెదజల్లించాడు.

బ్రిటిష్ హైకమిషనర్ టెంప్లర్ ఆ పత్రాలలో ఇలా తెలియజేశాడు.

"మలయా అడవులలో కమ్యూనిస్టుల కోసం పోరాడుతున్న మీరు కరుడుకట్టిన కమ్యూనిస్టులుకారు. మిమ్మల్ని కమ్యూనిస్టులు మోసగించి వంచించడం వల్ల తప్పుడుమార్గం పట్టారు.

"అడవుల్లో క్రూర మృగాల్లాగ చనిపోవడంకంటె, మలయాప్రజల సమిష్టి ప్రయోజనాలకోసం మీరు కృషిచేస్తే మంచిది."

గత 24 గంటలలోను నల్గురు విప్లవకారులు చనిపోయారనీ, నల్గురు లొంగిపోయారనీ తెలుస్తోంది. గత నాల్గుదినాలలో మొత్తం 16 గురు చనిపోయారట. ఎనిమిదిమంది లొంగిపోయారట.

విజయవాడ ధరలు

విజయవాడ, మే 7

(మార్కెట్టు నం. 10)

బంగారం ధరలు

తులము : పాట్లా	రు.	87- 0-0
మూసా		86- 0-0
నవరసు		58- 4-0
వెండి : 100 తులములు		163- 0-0
1 తులము		1-10-6

ధాన్యం ధరలు

24 నెంబరు	రు.	30- 8-0
వంకసన్నాలు		28- 4-0
12 నెంబరు		27- 4-0
అక్కుళ్ళు		27- 0-0
కుసుమ		26 12-0
కొణామణి		26-12-0

బియ్యం ధరలు

24 నెంబరు	రు.	68- 0-0
వంకసన్నాలు		62- 0-0
12 నెంబరు		60- 0-0
అక్కుళ్ళు		59- 8-0
కుసుమ		59- 0-0
కొణామణి		59- 0-0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రు.	61-12-0
కందులు 240 పౌ॥		44- 0-0
నల్లపెసలు మాగాణి ,,		53- 8-0
పచ్చపెసలు ,, 230 పౌ॥		53- 0-0
పచ్చపెసలు పెట్టబి 230 పౌ॥		62- 0-0
శెనగలు		59- 0-0
ధనియాలు 90 పౌ॥		34- 0-0
ఉలవలు		44- 0-0
ఆముదాలు		43- 0-0
పంచదార 229 పౌ॥ బస్తా		87- 8-0
బెల్లం మణుగు		6- 8-0
మిర్చి ,,		20- 0-0
వేయిశెనగ పప్పు 177 పౌ॥		78- 4-0
,, నూనె మణుగు		21- 8-0
,, కేక్ 160 పౌనులు		17- 4-0
,, నుడ్డిపిండి 160 పౌ॥		18-12-0
కొబ్బరి కాయలు 1,000		140- 0-0
పొలకొబ్బరి		105- 0-0
కొబ్బరి నూనె డబ్బా		33- 0-0
పసుపు పుట్టి		170- 0-0
సంచులు 100		90- 0-0

రు. 50/- బహుమానం

[illegible] లక్ష్మయ్య - [illegible] మూడు 20 [illegible] ఎర్రగా [illegible] పిలిపేరు. పిచ్చి [illegible] ప్రదర్శిస్తుంది. ఎడమచెవి ప్రక్కన పెద్ద తెల్లమచ్చ వుంది. ఈ గుర్తులతో అతను ఎక్కడ [illegible] వారికి [illegible] యివ్వగలరు.

కొల్లి చంద్రయ్య
తెల్లాయి: కుమారబండ (పోస్టు)
(వయా) జగ్గయ్యపేట
కృష్ణాజిల్లా

7—5—53

శ్రీ మారుతి సినిమా
కన్నతల్లి
జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత
మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
తండ్రి
బి. యస్. సరోజ, ప్రేమనజీర్
మూడు ఆటలు

శ్రీ లీలామహల్
Lone Star & Warrior
డబుల్ ప్రోగ్రాం. 3 ఆటలు

శ్రీ సరస్వతి
ఏక్-దో-తీన్ (హిందీ)
మూడు ఆటలు

కె. వి. ఆర్. మూలవ్యాధి నివారిణి

ట్రేడ్ మార్క్ K. V. R. Piles Cure

ఖరీదు 5/- లు; ప్యాకింగు & పోస్టేజీ అదనం

ధరావతు చెల్లించే ఏజంట్లు కావలెను.

వివరములకు: కవిరాజ్ కొప్పుల వెంకట్రావు బి. యే., గొల్లప్రోలు, తూర్పు గోదావరిజిల్లా, సదరన్ రైల్వే.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కొత్తగడ్డ రాజగోపాలరావు
ముద్రణ:— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్ హాం పేట, విజయవాడ
సంపాదకవర్గం:— మద్దుపూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంఠంపాటి సత్యనారాయణ, కొత్తగడ్డ రాజగోపాలరావు

డిస్ట్రిబ్యూటర్సు: చమ్రియా డిస్ట్రిబ్యూటర్లు, విజయవాడ, గుంతకల్లు, సికింద్రాబాదు